# రైతు సంక్షేమ మే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం - ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు

- కొప్పోలు నుంచి కొత్తపట్నం వరకు 250 పైగా ట్రాక్టర్లతో అన్నదాతల భారీ ర్యాలీ

- 15 కిలో మీటర్లు సాగిన ట్రాక్టర్ల ర్యాలీ, ర్యాలీ ఆద్యంతం ట్రాక్టర్ నడిపిన రైతు బిడ్డ దామచర్ల జనార్ధన్









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 20**

అన్నదాతల బాగు కోరే, వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం తమదని, రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబు అని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు స్పష్టంచేశారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ మొదట విడత నిధులు జమ సందర్భంగా సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఒంగోలు శాసనసభ్యులు జనార్ధన్ రావు ఆధ్వర్యంలో రైతులు 250 పైగా ట్రాక్టర్లతో భారీ ర్యాలీ చేపట్టారు. ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలు నుంచి కొత్తపట్నం వరకు పది కిలో మీటర్ల మేర సాగిన ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో రైతులు, రైతు కూలీలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కొత్తపట్నం గ్రామం నందు ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రైతు పచ్చగా ఉంటేనే దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనేది సీఎం చంద్రబాబు ప్రగాఢ విశ్వాసమన్నారు. సమాజానికి అన్నం పెట్టే రైతన్న పెట్టుబడి కోసం ఎవ్వరికీ చేయి చాపకూడదనే అన్నదాత సుఖీభవ పథకాన్ని సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. దీనిలో భాగంగా ఏడాదికి రైతుకు రూ.20 వేల ఆర్థిక సాయాన్నిఅందజేసేలా చర్యలు తీసుకున్నారన్నారు. తొలి విడతగా రూ.7 వేలను రైతుల ఖాతాల జమ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు అని తెలిపారు. 46,85,838 మంది రైతులకు వారి ఖాతాల్లో మొదటి విడతగా 2,342. 92 కోట్లు జమచేశామన్నారు. రెండో విడతగా రూ.7 వేలు, మూడో విడతగా రూ.4 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ తో పాటు విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నామన్నారు. రైతులకు సబ్సిడీపై డ్రోన్లు అందజేస్తున్నామన్నారు. వంద శాతం సబ్సిడీపై స్ప్రింకర్లు అందజేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చుతున్నారన్నారు అన్ని శాసనసభ్యులు జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమం ఒడా ఛైర్మన్.. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ కే. సీతారామయ్య, మాజీ ఏఎంసీ ఛైర్మన్ లు శింగరాజు రాంబాబు, కామేపల్లి శ్రీనివాస రావు, టిడిపి రాష్ట్ర నాయకులు గేనం సుబ్బారావు, కొమ్మూరి రవిచంద్ర, పఠాన్ హనీఫ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి లు ,డివిజన్ /గ్రామ కమిటీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ప్రకాశం



# మాగాణా... రహదారా..?

## కొద్దీ పాటి వర్షానికే జలమయమై పోతున్న దళిత వాడ రహదారి



**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్ట్ 20**

పుల్లల చెరువు మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గంగవరం గ్రామానికి చెందిన దళిత వాడకు వెళ్లే రహదారినీ చూస్తే మాగాణి తలపిస్తుంది. ఇటీవలే కురుస్తున్నా వర్షాలకి దళిత వాడ రహదారి కాస్తా మాగాణిలా మారింది.దీంతో ఆ కాలనీ వాసులు నిత్యావసర సరుకులు వెళ్లాలంటే వారే అగసాట్లు వర్ణనతీతం. ప్రభుత్వాలు మారిన,పాలకులు మారిన దళితవాడ బ్రతుకులు మాత్రం మారవు.చిన్న చినుకు పడితేనే రోడ్డు బురద మయంగా మారి, కాలు బయట పెట్టలేని దుస్థితి నెలకొంటోందని దళిత వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోజువారీ అవసరాల కోసం సరుకులు తెచ్చుకోవడం కూడా అసాధ్యమైపోయిందని, వర్షం పడితే పిల్లలు, పెద్దలు ఇంట్లోనే ఆకలితో ఉండాల్సి వస్తోందని దళిత వాసులు వాపోతున్నారు.మా బతుకులు ప్రభుత్వాలకూ, నాయకులకూ కనిపించడం లేదా..? ఓటు వేయించుకునే సమయానికే వచ్చి వాగ్దానాలు చేసి వెళ్లిపోతారు. కానీ మాకు కనీస రహదారి సౌకర్యం కూడా కల్పించడం లేదు. ఇది దళితులపై నేరుగా జరుగుతున్న అన్యాయం కాదా? అని దళిత వాసులు ప్రశ్నిస్తున్నారు.ఎన్నికల నాటకాలకు మాత్రమే మా వాడలలోకి వచ్చే రాజకీయ నాయకులు, అధికారాలు పట్టించుకోని ఈ దారుణ పరిస్థితులు ఎంతకాలం కొనసాగాలి..? మేము మనుషులం కాదా..? ఓట్లు వేయడానికేనా మేము పనికి వచ్చేది. ఇలాంటి సమయంలో గుర్తుకు రావడం లేదని ప్రశ్నిస్తున్నారు. మా ప్రభుత్వం దళితులకు ఎప్పుడూ అండగా ఉంటుందని కూటమి నాయకులు చెప్పటం తప్ప చేతల్లో లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సరం ఆరు నెలలు అవుతున్న దళితులవాడకు సీసీ రోడ్డు నిర్మాణం చేయాలనే ఆలోచన రాలేదని,ఇదేనా కూటమి నాయకులు దళితుల పై చూపుతున్న ప్రేమా వారు ప్రశ్నిస్తున్నారు. మండలంలో అన్నీ చోట్ల సీ సీ రోడ్లు వేశామని గొప్పలు చెప్పుకునే మండల నాయకులు గంగవరం గ్రామంలో దళితులను పట్టించుకోవటం లేదని వారు వాపోతున్నారు. ఒక ఎస్సీ నియోజకవర్గంలో ఎస్సీలను ఇంత చిన్న చూపు చూస్తే ఎలా అని దళిత వాసులు మాట్లాడుతున్నారు.ఈ రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేయక తప్పదు అని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా ఇన్చార్జి మమ్మల్ని గుర్తించి మా కాలనీకి రోడ్డు వేసీ మా సమస్యలు తీర్చాలని వేడుకుంటున్నారు.

# పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతో మారనున్న రామాయపట్నం పరిసర ప్రాంతాల రూపురేఖలు

**-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.**

**-ప్రకాశంజిల్లాను పారిశ్రామిక హబ్‌గా మారుస్తామని ఆనాడే లోకేష్ హామీ: ఎమ్మెల్యే ఇంటూరి.**

**-త్వరలోనే కందుకూరును ప్రకాశంజిల్లాలో కలుపుతానన్న సీఎం చంద్రబాబు : ఎమ్మెల్యే.**


**-ఇండోసోల్ కంపెనీ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ.**

**-ఇండోసోల్, బిపిసిఎల్ కంపెనీల రాకతో పెద్దఎత్తున స్థానికులకు ఉద్యోగాలు.**

**-ఇండోసోల్ కంపెనీ పెట్టిన ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే.**

**-దేశంలో పోర్టు ఆధారిత పరిశ్రమలు ఉన్నచోటే త్వరితగతిన అభివృద్ధి: సబ్ కలెక్టర్ హిమవంశి.**


**-మెట్టప్రాంత యువతకు భద్రతతో కూడిన ఉద్యోగాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్యే ఇంటూరి.**











**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 20:**

పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతో రామాయపట్నం పరిసర ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, అందులో భాగంగానే భూములిచ్చిన రైతుల కుటుంబాలకు అండగా ఉంటూ, స్థానిక యువత ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. మండలంలోని చేవూరు గ్రామంలో ఇండోసోల్ సోలార్ పరిశ్రమలో స్థానిక యువతకు ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి లు ముఖ్యఅతిథులుగా హాజరై, నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమలకు భూములిచ్చిన రైతు కుటుంబాల్లోని యువతీ యువకులకు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించి, వారికి తోడుగా ఉన్నామని చెప్పడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా అని అన్నారు. గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇండోసోల్, బిపిసిఎల్ కంపెనీల ఏర్పాటుతో పెద్దఎత్తున స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రస్తుతం ఇండోసోల్ కంపెనీలో స్థానికులకు 68 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారని, ప్రతినెలా కూడా యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేలా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడినట్లు చెప్పారు. కేవలం భూములు తీసుకున్న కుటుంబాల వారే కాకుండా ఇతరులకు కూడా వారి అర్హత మేరకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన అన్నారు. ఉద్యోగాలు పొందిన వారందరూ కూడా తమ గ్రామాల్లోని మిగిలిన యువతకు అవగాహన కల్పించి, వారంతా కూడా శిక్షణ పొంది ఉద్యోగాలకు వచ్చేలా ప్రోత్సహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రామాయపట్నం పోర్టు ఆధారంగా అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, దీంతో ఈ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి సాధిస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భూములు ఇచ్చిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎప్పుడూ, తామంతా అండగా నిలుస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు. సీఎం అపార అనుభవం, దూరదృష్టితో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటుకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. లోకేష్‌బాబు పాదయాత్ర సమయంలో ఇక్కడి ప్రజలు పనులు లేక దూరప్రాంతాలకు వలసలు వెళ్లిపోతున్న విషయాన్ని, ఈ ప్రాంత ప్రజల కష్టాలు స్వయంగా గమనించి ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్‌గా మారుస్తామని ఆనాడే హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు సారథ్యంలో ఈ ప్రాంత రూపురేఖలు సమూలంగా మారి కాకినాడ, విశాఖపట్టణం పోర్టుల తరహాలో రామాయపట్నం పోర్టు ప్రాంతం అభివృద్ధి చెందనున్నట్లు చెప్పారు. త్వరలోనే కందుకూరును ప్రకాశం జిల్లాలో చేర్చేందుకు సీఎం హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. వేలకోట్లతో చేవూరులో ఇండోసోల్ కంపెనీ పెట్టిన ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కంపెనీ ఏర్పాటుకు భూమిలిచ్చిన రైతులకు ఈ నియోజకవర్గ ప్రజలు జీవితాంతం రుణపడి వుంటారన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆధ్వర్యంలో యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు పెద్దఎత్తున ఈ కంపెనీలో కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. పరిశ్రమలు రావడం శుభపరిణామని, ఈ మెట్టప్రాంత యువత బంగారు భవిష్యత్‌కు భద్రతతో కూడిన ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే చెప్పారు. కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి మాట్లాడుతూ ఏ దేశంలో చూసినా పోర్టు ఆధారిత పరిశ్రమలు ఉన్నచోటే అభివృద్ధి జరిగిందని చెప్పారు. మనదేశంలో కూడా ముంబయి, చెన్నై వంటి మహానగరాల అభివృద్ధికి ప్రధాన కారణం అక్కడ ఉన్న పోర్టులేనని చెప్పారు. మన ప్రాంతం కూడా భవిష్యత్‌లో మంచి అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. మన కుటుంబానికి, మన ఊరికి దగ్గరగా వుంటూ పనిచేసే గొప్ప అవకాశాన్ని స్థానిక యువత సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ పిలుపునిచ్చారు. తదనంతరం అతిథుల చేతుల మీదుగా చేవూరు, రావూరు, కరేడు, ఏలూరుపాడు గ్రామాల యువతకు ఉద్యోగ నియామాక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఇండోసోల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె.బాలచందర్ కృష్ణన్, బైరెడ్డి రంగారెడ్డి, జిల్లా స్కిల్ డెవలప్‌మెంటు అధికారి అబ్దుల్ ఖయ్యూం, కంపెనీ వివిధ భాగాల ప్రతినిధులు, స్థానిక ఎమ్మార్వో విజయ్ భాస్కర్, మండలస్థాయి అధికారులు, స్థానిక గ్రామాల ప్రజా ప్రతినిధులు, యువతీయువకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

### గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్



**గిద్దలూరు, పెన్ పవర్ ఆగస్టు 20**

గిద్దలూరు పట్టణం, నల్లబండబజారులో కళ్యాణం సిద్దయ్య కుమారుడు చిన్న యళ్లప్ప , దుర్గమ్మ లకు జరిగిన వివాహా కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణకిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మునూరు సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్, స్థానిక నాయకులు పిడతల రవితేజ, ఈశ్వరయ్య, దూదేకుల దస్తగిరి, గిద్దలూరు మద్దిలేటి, రావిపాటి నాగరాజు, దూదేకుల ఫాతిమా, చిట్టికెన లలిత వెలుతుర్ల మల్లేశ్వరి, బొర్రా రాఘవేంద్ర యాదవ్ తదితరులు పాల్గోన్నారు..

## కోవిలంపాడు గ్రామ సచివాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 20**

మండలంలోని కోవిలంపాడు గ్రామ సచివాలయంను ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు గ్రామ సచివాలయం సిబ్బంది యొక్క హాజరును పరిశీలించారు అనంతరం గ్రామ సచివాలయ సిబ్బందితో క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వేలపై సమీక్ష నిర్వహించి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా స్వమిత్ర, కేశల్ , ఈకేవైసీ సర్వేలు పూర్తి కాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వమిత్ర పథకంలో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి వివరాలను సేకరించి కేశల్ సర్వే, ఈ కేవైసీ సర్వేలు రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించాలని, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, సమయపాలన పాటించాలని సూచించారు సమీక్షలో పంచాయతీ కార్యదర్శి సురేష్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు


## 21న సూరవారి పల్లెకు విద్యుత్ సరఫరా నిలిపివేత..



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 20**

కొమరోలు మండలం రెడ్డి చర్ల విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని సూరవారిపల్లె కు ఈనెల 21వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ పథకంలో భాగంగా గురువారం సూరవారి పల్లి గ్రామంలో కొత్త లైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు ఆ కారణంగా ఆ గ్రామానికి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు ఆయన చెప్పారు కావున విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

## చెక్ బౌన్స్ కేసులో జరిమానా జైల్ శిక్ష



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 20**

హైదరాబాదు నందు ఉద్యోగం చేస్తున్న పాలపర్తి వెంకట రమేష్ బాబు అనే ముద్దాయి గిద్దలూరు గణేష్ నగర్ కు చెందిన మునగనూరి రంగ వెంకట శివకుమార్ వద్ద రెండు లక్షలు మరియు ఒక లక్ష రూపాయలు చేబదులుగా తీసుకొని తిరిగి చెల్లించే క్రమంలో 2021 వ సంవత్సరం లో రెండు చెక్కులు ఇవ్వగా ముద్దాయి బ్యాంకు ఎకౌంట్లో డబ్బు లేనందున రెండు చెక్కులు చెల్లలేదు. వెంకట శివ కుమార్ గిద్దలూరు క్రిమినల్ కోర్టు నందు రెండు చెక్ బౌన్స్ కేసులు ఫైల్ చేయగా, పూర్తి విచారణ చేసిన గిద్దలూరు అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కె. భరత్ చంద్ర బుధవారం రెండు కేసులలో తీర్పులను వెలువరించారు. రెండు కేసులలో ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు పరిహారముగా రెండు లక్షలు మరియు ఒక లక్ష రూపాయలు తీర్పు వెలువరించింది మొదలు ఒక నెల రోజులు లోపు రంగ వెంకట శివ కుమార్ కు చెల్లించవలసిందిగా తీర్పునిచ్చారు . పరిహారములు తీర్పు వెలువరించింది మొదలు ఒక నెల రోజుల లోపు చెల్లించనిచో అదనముగా ఒక నెల రోజులు జైలు శిక్ష అనుభవించాల్సినదిగా తీర్పు చెప్పారు.

# మండల అభివృద్ధి సమీక్ష సమావేశాలకు అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలి.

**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అధికారులతో సమీక్ష సమావేశం.**

**గైర్హాజరైన పలువురు అధికారులు, ఆలస్యంగా హాజరైన మరికొందరు అధికారులు.**





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 20**

జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా ఆదేశాల మేరకు ప్రతి బుధవారం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, అందువల్ల మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా సమావేశానికి సకాలంలో హాజరుకావాలని కొమరోలు ఎంపీడీవో వి సి హెచ్ చెన్నారావు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం కొమరోలు మండల పరిషత్ సమావేశపు హాలులో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఆ సమావేశానికి ఎంపీడీవో చెన్నారావు అధ్యక్షత వహించారు. ఆ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, మండల స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ,ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు ,విద్య, వైద్యం ,పారిశుధ్యం ,తదితర సమస్యలపై ప్రతి బుధవారం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని ఆయన తెలిపారు. అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో ప్రతి బుధవారం నిర్వహించే సమీక్ష సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. అయితే ఈనెల 20వ తేదీ బుధవారం నిర్వహించిన తొలి సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరుకాగా, విద్యాశాఖ అధికారులతో పాటు మరికొన్ని శాఖల అధికారులు ఆలస్యంగా సమావేశానికి హాజరయ్యారు. ఆ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి బుధవారం నిర్వహించే అధికారుల సమీక్ష సమావేశానికి తప్పనిసరిగా మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు నిర్ణీత సమయానికి హాజరు కావాలని కోరారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులు, ఆలస్యంగా వచ్చిన అధికారులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంగా పనిచేస్తూ, ప్రజా ప్రతినిధుల సలహాల సూచనలతో మండల అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు .ఆ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య ,మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర్లు ,వెంకటరత్నం, పంచాయతీరాజ్ ఏఈ ఈరయ్య, ఏపిఎం రఘునాథ బాబు, ఆర్డబ్ల్యుస్ ఏఈ శ్రీనివాసరావు , గిద్దలూరు సిడిపిఓ మహిత, ఐసిడిఎస్ కొమరోలు సూపర్వైజర్ వసంతకుమారి ,వెలుగు కార్యాలయం సిసిలు మోష, స్వప్న, ఉపాధి హామీ పథకం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమలవీడులో బాలిక కిడ్నాప్‌లో ముద్దాయిల అరెస్టు

**ఆర్థిక లావా దేవిలే బాలిక కిడ్నాప్‌కు కారణం**

**ఒక కారు విషయం లో బంధువుల మధ్య విభేదాలు**

**బాలికను కిడ్నాప్ చేసి డబ్బు రాబట్టాలనే ప్రయత్నం విఫలమై**

**కటకటాల పాలైన వైనం - డివై ఎస్పి నాగరాజు**



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 20**

రాచర్ల లో బాలిక కిడ్నాప్ అయిన బాలికని అదేరోజు సురక్షితంగా బాలిక తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు , బాలికను కిడ్నాప్ చేసిన ముగ్గురు ముద్దాలని పట్టుకుని జైలుకు పంపారు. వారినుంచి కారు మూడు సెల్ ఫోన్లు, బట్టలు స్వాధీనం చేసుకున్నారు. బాలికను కిడ్నాప్ చేసిన కిడ్నాపర్లు గిద్దలూరు సమీపంలో ని ప్రతాప్ రెడ్డి కాలనిలో సంచరిస్తున్నారన్న సమచారం తో పోలీసు బృందాలు వెళ్లి పట్టుకుని కటకటాల వెనక్కి పంపారు. మార్కాపురం డివై ఎస్పి నాగరాజు బుధవారం గిద్దలూరులో పాత్రికేయుల సమావేశంలో బాలిక కిడ్నాప్ జరిగిన తీరును వెల్లడించారు. డివై ఎస్పీ నాగరాజు వెల్లడించిన వివరాలప్రకారం రాచర్ల మండలం చోళ వీదుకు చెందిన గోతం ప్రవీణ్ , అదే గ్రామానికి చెందిన గోతం శివాజీ అనే ముద్దాయిల అక్కను అనుములవీడు గ్రామానికి చెందిన మూడమంచు కొండ గురువయ్యకు ఇచ్చి వివాహం చేశారు . మూడమంచు కొండ గురువయ్య మరియు కిడ్నాప్ కు గురైన బాలిక తండ్రి అన్నదమ్ములు. కొండ గురువయ్య చెల్లెలు గురుదేవి వద్ద బేలాంగ్ కారును రూ. 1,70,000 లకు కొనుక్కొని, కారు పైన ఉన్న ఫైనాన్స్ ను మిగిలిన ఈ ఎమ్ ఐ లు అన్నీ ముద్దాయి కట్టుకొను విధంగా మాట్లాడుకొని కారును హైదరాబాద్ తీసికొని వెళ్ళినాడు. ముద్దాయి గోతం ప్రవీణ్ ఆరు నెలలు కారును వాడుకొన్నాడు. తరువాత కారుకి ఫైనాన్స్ కట్ట నందున ఫైనాన్స్ కంపెనీకి చెందిన వ్యక్తులు కారును తీసికొనివెళ్లినారు. అంతట ముద్దాయి గురుదేవి కి విషయం చెప్పి అంత డబ్బు ఫైనాన్స్ వారికి కట్టలేను, నేను ఇచ్చిన రూ 1,70,000 లు తిరిగి ఇవ్వమని చాలాసార్లు అడిగాదు, కానీ ఆమె డబ్బులు ఇవ్వటానికి తిరస్కరించినది. అంతట ముద్దాయి ప్రవీణ్ ఆ డబ్బుల విషయం గురించి మూడమంచు పాపయ్యను (భాదితురాలి తండ్రి) మీ చెల్లెలు గురుదేవి దగ్గర నేను ఇచ్చిన రూ 1,70,000 లు తిరిగి ఇప్పించమని అడిగాడు . అతను ఆ విషయం నా దగ్గర మాట్లాడవద్దు మా చెల్లెలినే అడగమని చెప్పాడు. డబ్బులు ఎంతకి రాక పోయేసరికి మూడమంచు పాపయ్య (బాదితురాలి తండ్రి) దగ్గర డబ్బులు యెక్కువగా ఉన్నాయని తెలుసుకొని, 1 ప్రవీణ్, శివాజీ, తెలంగాణ బీరం గూడ సంగారెడ్డి చెందిన చిన్న మాధావుని శరత్ రాజు లు వారి వద్ద నుండి ఎలాగైనా డబ్బులు వసూలు చేయాలనే దురుద్దేశంతో ముగ్గురు ముద్దాయిలు మూడమంచు పాపయ్య కూతురిని కిడ్నాప్ చేసి డబ్బులు రాబట్టలని నిర్ణయించుకొని ముగ్గురు ముద్దాయిలు హైదరాబాద్ నుండి గిద్దలూరు లోని ప్రవీణ్ శివాజీ లు నాన్న పిచ్చిరంగయ్య ఇంటికి వచ్చారు. ఆగష్టు 11న గిద్దలూరు కారు స్టాండ్ కు చేరుకొని ఆకుల ప్రసాద్ వద్ద కు వెళ్ళి పెళ్లి చూపులకు వెళ్ళి రావాలని అద్దెకు కారు సొంతంగా డ్రైవింగ్ చేసుకొని వెళ్ళుటకు అడిగి రోజుకు రూ 1200/- చొప్పున మాట్లాడుకొని ఏ పి39 డీకే 2047 నెంబరు గల టయోటా కారు తీసుకొని వెల్లారు ఆగష్టు 12.న ఉదయం 07:00 సమయంలో ముద్దాయిల ప్రవీణ్ , శివాజీ, చిన్న మాధావుని శరత్ రాజులు కలసి అనుమలవీడు చేరుకొని అనుమలవీడు జిల్లా పరిషత్ స్కూల్ వద్దకు వెళ్ళి ప్రహరీ గోడ ప్రక్కన వేచి వుండగా, బాలిక తండ్రి బాలికను స్కూల్ లో వదిలిపెట్టి వెళ్ళాడు . ప్రవీణ్ , మరియు 2. శివాజీలను గుర్తు పడతారేమోనని వారు కార్లోనే ఉండి పోయి శరత్ రాజు శివాజీ, లు స్కూల్ లోపలినికి వెళ్లిన బాలిక తో మీనాన్న ,నిన్ను తీసుకురమ్మన్నాడు అని మాయ మాటలు చెప్పి కారు వద్దకు తీసుకొనివచ్చి. అంతట ముగ్గురు ముద్దాయిలు బాదితురాలిని బలవంతంగా కారులో ఎక్కించుకొని అక్కడనుండి రంగారెడ్డిపల్లి మీదుగా హైవే ఎక్కి మార్కాపురం వైపు వెళ్ళుతుండగా, అంతలో ముద్దాయి బావ మూడమంచు కొండ గురువయ్య ఫోన్ చేసి మా అన్న పాపయ్య కూతురు ని స్కూల్ నుండి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కారులో ఎక్కించుకొని వెళ్ళినారు అనే విషయం పైన మా అన్న పాపయ్య.మా వదిన రాజేశ్వరిలు రాచర్ల పోలీసు స్టేషన్ లో కేసు పెట్టినారని చెప్పాడు. దీంతో పోలీస్ అలెర్ట్ అయి . అంతటా రోడ్డుపై అక్కడక్కడ పోలీసు తనిఖీ లు జరుగుటను కిడ్నాపర్లు గమనించి, ముద్దాయిలు పోలీసు లు పట్టుకుంటారని భయపడి, బాలికను దేవరాజుగట్టు వద్ద వదిలి పెడుతూ, బాధితురాలి దగ్గర ఉన్న బంగారు ఉంగరాన్ని ఇవ్వమని లేకపోతే చంపుతామని బెదిరించి ఆమె దగ్గర ఉంగరాన్ని బలవంతంగా తీసుకున్నారు. ముగ్గురు కిడ్నాపర్లు కారులో గిద్దలూరు వచ్చి, రెండవ రోజు బాడుగ రూ 1200 లు ఫోన్ పే ద్వారా ఆకుల ప్రసాద్ కు డబ్బులు చెల్లించి మాకు ఇంకా కారు తో పని ఉంది మీ బాడుగ మీకు ఇస్తాము అని కారు తీసుకొని వెళ్లారు. విషయం తెలిసిన వెంటనే ప్రకాశం జిల్లా ఎస్పీ నంద్యాల, పల్నాడు, కడప జిల్లాల ఎస్పి తో మాట్లాడి విషయం చెప్పి, అలాగే జిల్లా లోని పోలీసు సిబ్బంది మొత్తాన్ని వాహనాలు తనికీలు చేయమని చెప్పి, బాధితురాలి తండ్రి తో ఫోన్ లో మాట్లాడి మీ కూతుర్ని ఒక గంటలో పట్టుకుట్టామని చెప్పి, బాదితురాలిని పట్టుకోవటం జరిగినది. ఎస్డీపిఓ మార్కాపురం స్వీయ పరివేక్షణ లో ముద్దాయిలను అరెస్టు చేసిన గిద్దలూరు రూరల్ సిఐ జె. రామకోటయ్య, రాచెర్ల ఎస్సై పి.కోటేశ్వర రావు, సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పి అభినందనలు తెలిపినారు.

## వినాయకుడి విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

*డివై ఎస్పి నాగరాజు*



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 20**

మండలాల్లో, గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసుకునే ప్రజలు తప్పనిసరిగా అనుమతులు పొందాలని మార్కాపురం డీఎస్పి యూ నాగరాజు బుధవారం పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. మైక్ సెట్, ఎలక్ట్రిసిటీ ఉపయోగించుకునేందుకు అనుమతులు తప్పనిసరి అని అంతేకాకుండా విగ్రహం ఏర్పాటు చేసే కమిటీ మెంబర్ల పూర్తి సమాచారం ముందుగానే పోలీసులకు ఇవ్వాల్సి ఉంటుందని ఎన్ని రోజులు విగ్రహం ఏర్పాటు చేస్తారో ముందుగానే తెలియజేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో పూర్తి సమాచారం తెలియజేస్తూ లిఖితపూర్వకంగా అందించాలన్నారు. విగ్రహం ఏర్పాటు చేసే ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎందుకంటే ఎవరైనా ఉద్దేశపూర్వకంగా విగ్రహాన్ని ధ్వంసం చేస్తే అది గొడవలకు దారి తీసే అవకాశం ఉందని అన్నారు. అలానే రాత్రి వేళల్లో విగ్రహం ఏర్పాటు చేసిన ప్రాంతంలో తప్పనిసరిగా ఒక్కరు కాపలాగా పడుకోవాలన్నారు. ఏ గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేస్తున్నారో అదే గ్రామానికి చెందిన మహిళ పోలీస్ కు పూర్తి సమాచారం అందించాలన్నారు. వినాయకుడి విగ్రహం నిమజ్జనం రోజు ఎవరైనా సరే డీజే సౌండ్స్ పెట్టి మద్యం తాగి గొడవలకు కారకులైతే మాత్రం అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగా రాజకీయరంగు పులిమి గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తే అటువంటి వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని డివై ఎస్పి నాగరాజు వార్నింగ్ ఇచ్చారు. పండుగలను సాంప్రదాయంగా జరుపుకోవాలని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా చూడాలన్నారు. నిమజ్జనం రోజు ప్రశాంత వాతావరంలో చేసుకోవాలన్నారు.

## అక్రమ మద్యం అమ్మకాలపై దాడులు

**35 గోవా మద్యం ఫుల్ బాటిళ్లు సీజ్.. ఒక వ్యక్తి అరెస్టు**

**అర్ధవీడు, పెన్ పవర్ , ఆగస్టు 20**

కంభం మండలం కంభం గ్రామంలో స్థానిక నెహ్రు నగర్ ఎందు గోవా మద్యం అమ్మకాలపై కంభం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అర్ధవీడు మండలం పోతురాజుటూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 35 గోవా ఫుల్ (750%) మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సీసాలు అమ్మినా, బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



## వరి నాట్లు వేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి.

*వ్యవస్థాయాధికారి షేక్. మహమ్మద్.*

**పెన్ పవర్, కంభం ఆగస్టు 20:**

రైతులు వరి నాటు వేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచనలు చేశారు. కంభం మండలంలోని లింగాపురం ఎర్రబాలెం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వరినట్లు వేసేటప్పుడు పైపైన నాట్లు వేయాలని చదరపు మీటరు కనీసం 33 కుదుళ్ళు ఉండేటట్లు నాట్లు వేసుకోవాలని కోరారు. అలాగే తూర్పు పడమర దిశలో ప్రతి రెండు మీటర్ల కి 20 సెంటీమీటర్లు





ఖాళీ బాటలు వచ్చేలాగా నాట్లు వేసుకోవాలని దీని వలన పొలంలో దోమ ఉధృతిని తగ్గించుకోవచ్చని తెలిపారు. కాలిబాటల ద్వారా పురుగు మందులు పిచికారి చేసుకొనుటకు ఎరువులు పొలంలో చల్లుటకు అనుకూలంగా ఉంటాయని తెలిపారు. కాలిబాటలు తీయడం వల్ల పైరుకు గాలి వెలుతురు సోకి పంట ఆరోగ్యం చేస్తాయని తెలిపారు. నాటు వేసే ముందుగా ఎకరానికి 20 కేజీల జింకు పొలంలో వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలకోసం నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకోవాలి

## ఇండోసోల్ కంపెనీ అధికారి భారతి -సెప్టెంబర్ 1 నుంచి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం.

## కంపెనీ కార్పొరేట్ ప్రొఫైల్ ఆవిష్కరించిన కలెక్టర్, ఎమ్మెల్యే.









**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 20:**
స్థానిక యువతీ యువకులు ఉద్యోగాల కోసం తమ దరఖాస్తులను కంపెనీ కార్యాలయంలో గానీ, కంపెనీ ఈమెయిల్‌కు గానీ పంపాలని ఇండో సోల్ కంపెనీ స్కిల్ డెవలప్మెంట్ అధికారి భారతి అన్నారు. అభ్యర్థుల అర్హతల మేరకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. ప్రతిరోజు కూడా నాలుగు గంటలు వృత్తి నైపుణ్యం పై శిక్షణ ఇస్తామని ఇండో సోల్ కంపెనీ స్కిల్ డెవలప్మెంట్ అధికారి భారతి తెలిపారు. తొలుత ఇండో సోల్ కంపెనీ ప్రతినిధులు ఎమ్మెల్యే, కలెక్టర్, సబ్ కలెక్టర్ లకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కలెక్టర్ ఓ.ఆనంద్, సబ్ కలెక్టర్ హిమవంశీ, ఇండోసోల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె.బాలచందర్ కృష్ణన్, బైరెడ్డి రంగారెడ్డి, జిల్లా స్కిల్ డెవలప్‌మెంటు అధికారి అబ్దుల్ ఖయ్యూం, కంపెనీ వివిధ భాగాల ప్రతినిధులు, స్థానిక ఎమ్మార్వో విజయ్ భాస్కర్, స్థానిక గ్రామాల ప్రజా ప్రతినిధులు, యువతీయువకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్. ఐ.వి నియంత్రణ పై

# అవగాహన సదస్సు





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 20**
పట్టణంలోని రాచర్ల గేట్ వద్ద హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్టు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు సమగ్ర ఐ ఈ సి ప్రచార రథం 2025 కార్యక్రమం నిర్వహించారు . ఈ సదస్సులో హెచ్. ఐ. వి అనగా ఏమీ? అది ఎలా వ్యాప్తి చెందుతుంది .ఎలా వ్యాప్తి చెందదు.హెచ్. ఐ .వి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ వ్యాధి కి చికిత్స లేదు .నివారణ ఒక్కటే మార్గం. అని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చిన్న చూపు లేకుండా సమాజంలో ఎలా కలిసి జీవించాలో తెలియచేశారు .క్షయవ్యాధి , సుఖవ్యాధుల గురించి అవగాహన కల్పించారు , కండోమ్ ఉపయోగం గురించి ,హెచ్ ఐ వి/ఎయిడ్స్ ఆక్ట్ 2017 గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం రమేష్ ,టీచర్లు, హెచ్ .ఓ. సి సిబ్బంది ఏ ఎన్ ఎం విజయ కుమారి , ఓ ఆర్ డబ్లూ భవాని, రిబ్కా, సునీత, కరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వై చెర్లోపల్లి చిలక చర్ల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం





**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 20**
మండలం లోని ఎగువ చెర్లోపల్లి మరియు చిలకచర్ల గ్రామం లో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామం లో సాగు చేసిన టమాటో మరియు వంకాయ పంటలను సందర్శించి పంట లలో సస్య రక్షణ చెర్యలు గురించి తెలియజేసారు. అలాగే పొగాకు పంటకు ప్రత్యేమ్నాయ పంటలైన మొక్కజొన్న, మినుము, కంది, అలసంద పంటలు సాగు చేయాలనీ, అలాగే ప్రకృతి వ్యవసాయ ద్వారా పంటలు పండించ లని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు పి. శివ నాయక్, ఏపీవో ఎన్ ఎఫ్ సిబ్బంది ఆనందరావు, రైతులు పాల్గొన్నారు.



# బాలికలను ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలి

## ఎంఈఓ రాజాల కొండారెడ్డి






**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 20**
బాలికలను ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు. బుధవారం ఆయన గుమ్మినేనిపల్లి ప్రాథమిక పాఠశాల మరియు కెజిబివి విద్యాలయాలను తనిఖీ చేశారు కెజిబివి విద్యాలయంలో నిర్వహించుచున్న విజయపథం కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు విద్యార్థినీల విద్యా నైపుణ్యాల్లో ప్రగతి నమోదు కావడానికి ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ విద్యార్థుల్లో విద్యా బోధనపై ఆసక్తి కల్పించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థినుల కోసం ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించాలన్నారు ఐఐటి చెన్నై వారి ద్వారా బోధిస్తున్న విద్యాశక్తి కార్యక్రమం ప్రతిరోజు విద్యార్థినులకు చూపించాలని వారి అనుమానులను నివృత్తి చేయాలని, విజయపథం ద్వారా విద్యార్థినిలకు ఉన్నతమైన విజయాలు సాధించేందుకు మార్గం సుగమమవుతుందని సూచించారు ఇంటర్మీడియట్ విద్యార్థినీలకు ల్యాబ్ సౌకర్యాన్ని సిద్ధం చేయాలని, వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు ఇంటర్మీడియట్ బాలికలకు ఒకేషనల్ సబ్జెక్టుల బోధన, ప్రాక్టికల్స్ నిర్వహణ పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు అనంతరం గుమ్మినేనిపల్లి పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య రక్షణలో భాగంగా నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు క్రమం తప్పకుండా తల్లిదండ్రులు పిల్లలకు వ్యాక్సిన్లు వేయించాలని, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, ఆల్ బెండజోల్ మాత్రలు పిల్లలతో మింగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి విద్యాలయంలో ప్రిన్సిపాల్ షేక్ రేష్మ ఉపాధ్యాయ సిబ్బంది అలాగే గుమ్మినేనిపల్లి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒంగోలు డైరీ పునరుద్ధరణపై జాయింట్ కలెక్టర్ తో పాడి రైతుల సమావేశం





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 20**
ప్రకాశం జిల్లా పాడి రైతుల ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ సమక్షంలో ఒంగోలు డైరీ పునరుద్ధరణపై బుధవారం ప్రాథమిక సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశంలో పాడి రైతులు, గతంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల అధ్యక్షులుగా పనిచేసిన వారు పాల్గొన్నారు. రైతులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ, డైరీ పునరుద్ధరణ అవసరాన్ని వివరించారు. ఒంగోలు డైరీకి 78.1 ఎకరాల భూమి ఉందని, ప్రస్తుత బకాయిలు రూ. 43 కోట్లు అని వివరించారు. డెయిరీ జనవరి 31, 2021 నుంచి మూతపడి ఉండటంతో పరికరాలు, మిషనరీ చెడిపోయాయని, కనిగిరి (3.8 ఎకరాలు), కంభం (5.34 ఎకరాలు), ఎర్రగొండపాలెం (4.7 ఎకరాలు), కొండమంజులూరు (12.07 ఎకరాలు), దర్శి (4 ఎకరాలు) ప్రాంతాల్లోని పాల శీతలీకరణ కేంద్రాల భూములను అన్యక్రాంతం కాకుండా కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. రైతులు నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో గతంలో (2007-2012) డైరీ విజయవంతంగా నడిచినప్పుడు బకాయిలు మాఫీ చేసి లాభాల్లో నడిపిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా మదర్ డైరీ మోడల్ అమలు చేస్తేనే మంచి ధరలు రైతులకు లభిస్తాయని కోరారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని రకాల ప్రయత్నాలు చేసి డైరీ పునరుద్ధరణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి. రవి గారు, ఏపీ డెయిరీ మేనేజర్, ఒంగోలు డైరీ సీఈఓ రాజమోహన్ పాల్గొన్నారు. వారికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. పాడి రైతులు మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో పాల కేంద్రం వద్ద ఆగి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఒంగోలు డెయిరీ ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అదేవిధంగా డెయిరీ ఆస్తుల రక్షణకు ఫెన్సింగ్ లేదా ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. సమావేశంలో మద్దినేని హరిబాబు (గొర్లమెట్ట), అబ్బూరి శ్రీనివాసరావు (మంగమూరు), బాచిన నాగేశ్వరరావు (ఈదుముడి), కాట్రగడ్డ వెంకట కృష్ణయ్య (తెల్లబాడు), నాగినేని అవినీంద్ర ప్రసాద్ (ధేనువుకొండ), చుండూరు నాగేశ్వరరావు (నాగులుప్పలపాడు), చెరుకూరి బోసు (సంతనూతలపాడు), అడాకా స్వాములు (దొడ్డవరం), మొవ్వ మధు (నిప్పట్లపాడు) ఇతర పాడి రైతులు పాల్గొన్నారు.

# నాగారపమ్మ తల్లి జల్ది కొలుపు మహోత్సవ వేడుకలకు ఆహ్వానం

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 20**
మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ నాగారపమ్మ తల్లి జల్ది కొలుపు మహోత్సవ వేడుకలు ఆగస్టు 24, 25 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ 24న ఉదయం 6 గంటలకు గణపతి పూజ,7 గంటలకు అభిషేకం, 8 గంటలకు పుట్ట దగ్గర పొంగళ్ళు, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రాత్రి 7 గంటలకు కోలాటం, 9 గంటలకు అమ్మవారిని మేలుకొలుపుట 11 గంటలకు అమ్మవారి జల్దీ స్థానం మరియు బొల్లి ఆవుల వీరంగం తదుపరి 25న మధ్యాహ్నం 12 గంటలకు ఆచారం బంతి మరియు మహా అన్నదాన కార్యక్రమం సాయంత్రం 4 గంటలకు ధీనూబందరు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు నాగర్పమ్మ తల్లి జల్దీ కొలుపు మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## అన్నదాత సుఖీభవ పథకంకి సంబందించి నగదు జమకాని రైతులు గ్రామ సచివాలయంలో గ్రీవిన్స్ నమోదుచేసుకోవాలి






**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 20**
గిద్దలూరు మండలంలో కొంగళవీడు, పొదలకొండపల్లి గ్రామంలో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో “పొలం పిలుస్తోంది” కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 కి సంబందించి ఈ-పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని. రైతులు అందరూ తప్పనిసరిగా ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి ఒక్క పంటను నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ-పంట నమోదు చేసుకోవడం వలన అతివృష్టి , అనావృష్టి వచ్చినప్పుడు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ద్వారా అందించే నష్టపరిహారం, పంటల భీమా, మద్దతు ధర , సున్నా వడ్డీ తదితర ప్రభుత్వ సహాయలు అందాలంటే తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకొని ఉండాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కి సంబందించి ఇంకా ఎవరికైనా నగదు జమ కానీ యెడల గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి గ్రీవెన్స్ నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటల భీమా నమోదు చేసుకొనుటకు ఆగస్టు 31 వరకు గడువు పొడిగించడంజరిగిది వరి, సజ్జ, నువ్వులు, కంది, మిరప, పత్తి వేసిన రైతులు పంటల భీమాకు నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామ సభ నువ్వులు పంట క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఆ పంటలలో వచ్చు చీడ పీడలు, వాటి నివారణ చర్యలు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాస రెడ్డి, సురేఖ , రైతులు పాల్గొన్నారు.

# వినాయకుడి విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి


## మార్కాపురం సిఐ సుబ్బారావు




**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు 20**
మార్కాపూర్ సర్కిల్ పరిధిలో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసుకునే ప్రజలు తప్పనిసరిగా అనుమతులు పొందాలని సీఐ పీ సుబ్బారావు తెలిపారు. మైక్ సెట్, ఎలక్ట్రిసిటీ ఉపయోగించుకునేందుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. విగ్రహం ఏర్పాటు చేసే కమిటీ మెంబర్ల పూర్తి సమాచారం ముందుగానే పోలీసులకు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. ఎన్ని రోజులు విగ్రహం ఏర్పాటు చేస్తారో ముందుగానే తెలియజేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో పూర్తి సమాచారం తెలియజేస్తూ లిఖితపూర్వకంగా అందించాలన్నారు. విగ్రహం ఏర్పాటు చేసే ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా విగ్రహాన్ని ధ్వంసం చేస్తే అది గొడవలకు దారి తీసే అవకాశం ఉందని అన్నారు. అలానే రాత్రి వేళల్లో విగ్రహం ఏర్పాటు చేసిన ప్రాంతంలో తప్పనిసరిగా ఒక్కరు కాపలాగా పడుకోవాలన్నారు. ఏ గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేస్తున్నారో అదే గ్రామానికి చెందిన పోలీస్ కు పూర్తి సమాచారం అందించాలన్నారు. వినాయకుడి విగ్రహం నిమజ్జనం ఎటువంటి డీజే సౌండ్స్ అనుమతి లేదన్నారు. మద్యం తాగి గొడవలకు కారకులైతే మాత్రం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం టౌన్ ఎస్ఐ సైదాబాబు, టూ టౌన్ ఎస్సై డాక్టర్ రాజమోహన్, రూరల్ ఎస్సై అంకమ్మరావు పాల్గొన్నారు.


# సచివాలయం సిబ్బందికి చర్యలు తప్పవు

**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగస్టు 20**
సచివాలయం సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కందుకూరు డిఐడీఓ రాంబాబు అన్నారు. బుధవారం మండలం లోని కళవల్ల గ్రామంలోని సచివాలయాన్ని ఎంపిడిఓ నరేంద్ర దేవ్ తో కలిసి తనిఖీ చేశారు. సోమవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు కళవల్ల సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంలో సిబ్బంది ఒక్కరు తప్ప మిగిలిన సిబ్బంది ఎవరు లేకపోవడం తో నెల్లూరు జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే పిర్యాదు చేసిన సంగతి తెలిసిందే . ఈ నేపథ్యంలో కందుకూరు డిఐడీఓ డి.రాంబాబు ఎంపిడిఓ నరేంద్ర దేవ్ తో కలిసి సోమవారం విచారణ చేపట్టారు. సంబంధిత సిబ్బంది దగ్గర సంజాయిషీలు తీసుకున్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎవరినీ క్షమించేది లేదనీ అన్నారు. తప్పు చేసి తప్పించుకోవాలని చూస్తే కుదరదన్నారు. సిబ్బంది సంజాయిషీలపై నివేదికను జిల్లా అధికారులకు పంపుతామని, వారి నిర్ణయం మేరకు చర్యలు తప్పవని తెలిపారు.



# నీటి కాలువల్లో జంగిల్ క్లియరెన్స్ పనుల్లో నాణ్యత ముఖ్యం

– జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 20**

నీటి కాలువల్లో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనుల్లో నాణ్యత ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఇరిగేషన్ అధికారులతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ నీటి కాలువల్లో జరుగుతున్న ఈ పనులలో పురోగతిపై ఆమె సమీక్షించారు. నాగార్జునసాగర్, రామతీర్థం, మోపాడు, కంభం చెరువుల నుంచి నీళ్లు సరఫరా అయ్యే కాలువల్లో చేపట్టిన పనుల పురోగతిని ఇరిగేషన్ ఎస్. ఈ. వరలక్ష్మి ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. ఎస్.డి.ఎం.ఎఫ్. పనులను టెండర్ల ద్వారా చేపట్టామన్నారు. రూ.10 లక్షల లోపు విలువైన పనులైతే ఆయా సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు. కాగా, ఈ పనులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు నాణ్యత కూడా అత్యంత కీలకమని కలెక్టర్ అన్నారు. ఈ దిశగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి చెరువులను కూడా పూర్తిస్థాయిలో నింపాలన్నారు. భూగర్భ నీటిమట్టం పెంచేందుకు ఆయా ప్రాంతాలను బట్టి నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రతిపాదనలను కూడా రూపొందించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఈ.ఈ.లు, భూగర్భ నీటివనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కోతలు లేని విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం చర్యలు

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 20**

కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున సిబ్బంది ప్రవర్తన వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ అధికారులతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వ్యవసాయ, పరిశ్రమలకు విద్యుత్ డిమాండు - సరఫరా, పీఎం సూర్యఘర్,;ఆర్.డి.ఎస్.ఎస్ పనులు, స్మార్ట్ మీటర్లు, నూతన సబ్ స్టేషన్ల నిర్మాణ పనుల్లో పురోగతి, సిబ్బంది - ఖాళీలు, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారం, ఐ. వి. ఆర్. ఎస్. సర్వేలో ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్, తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. ఆయా అంశాలపై ఏపీ సిపిడిసిఎల్ ఎస్.ఈ. కట్టా వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. ఖాళీగా ఉన్న ఏ.ఈ.ఈ. పోస్టులను భర్తీ చేయటానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందితో నిర్వహణ విధులు చేస్తున్నామన్నారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ పనిచేసే ప్రాంతంలోనే సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీని ద్వారా సేవలలో నాణ్యత పెరుగుతుందని, ప్రజలలోనూ సానుకూల దృక్పథం ఏర్పడుతుందని చెప్పారు. ప్రధానంగా ఐ.వి.ఆర్.ఎస్ సర్వేలో విద్యుత్తుశాఖ సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా చూడాలన్నారు. దోర్నాల,మార్కాపురం,ముండ్లమూరు, చీమకుర్తి, పెద్దారవీడు, ఎర్రగొండపాలెం, సంతనూతలపాడు, పామూరు,;మద్దిపాడు మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆర్.డి.ఎస్.ఎస్. కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు కొత్తగా వేస్తున్న 3-ఫేస్ విద్యుత్ లైన్ల పనులు కూడా వేగవంతం చేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఈ.ఈ.లు, డి. ఈ.ఈ.లు, నెడ్ క్యాప్ అధికారులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే

# లక్ష్యంగా కృషి చేయండి

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులలో అధిక శాతం పేదలు, నిరుపేదలే.

కరోనా సమయంలో వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారులు , సిబ్బంది అందించిన సేవలు మరువరానివి.

స్టాఫ్ నర్స్ హసీనా సేవలు అభినందనీయం.

కొమరోలు పిహెచ్సి అభివృద్ధి కమిటీ సమావేశంలో సూచనలు, సలహాలు ఇచ్చిన పిహెచ్సి అభివృద్ధి కమిటీ చైర్మన్ అమూల్య.









**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 20**

వైద్యాధికారులు ,సిబ్బంది సమన్వయంగా పనిచేస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు మెరుగైన సౌకర్యాలు అందించి వారి ఆరోగ్య పరిరక్షణకు తోడ్పాటు అందించాలని కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్, మండలాధ్యక్షురాలు కామూరి అమూల్య పేర్కొన్నారు. కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం ప్రభుత్వ ప్రధాన వైద్యాధికారి దేవరశెట్టి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశానికి పిహెచ్సి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొమరోలు మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులలో అధిక శాతం పేదలు, నిరుపేదలేనని అందువల్ల వారి అనారోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అంతేకాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల సౌకర్యార్థం అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ గా పనిచేస్తున్న షేక్ హసీనా చాలాకాలంగా పనిచేస్తున్నారని ,అప్పటినుంచి కూడా ఆమె రోగులకు అందిస్తున్న సేవలు మరవ రానివని అన్నారు. అప్పట్లో మహిళ వైద్యాధికారి పోస్టు ఖాళీగా ఉంటున్నప్పటికీ స్టాఫ్ నర్స్ హసీనా తన తోటి స్టాఫ్ నర్స్ లు, సిబ్బంది సహకారంతో కాన్పులు చేసి పేద నిరుపేద మహిళలకు తోడ్పాటు అందించే వారిని పేర్కొంటూ స్టాఫ్ నర్స్ హసీనా సేవలను ఆమె అభినందించారు. కరోనా సమయంలో కొమరోలులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు , సిబ్బంది ప్రజలకు అందించిన సేవలు మరువరానివని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ చిల్ల చెట్లు అధికంగా పెరిగి ఉన్నాయని, వాటిని తొలగించి నాణ్యమైన మొక్కలు నాటి వాటిని పెంచాలని, పీహెచ్సీ చుట్టూ ఏర్పడిన నీటి గుంతలను పూడిపించి పారిశుధ్యం అమలుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వము పిఎస్సీ అభివృద్ధికి కేటాయించిన నిధులలో అత్యవసర అత్యవసర మందుల కొనుగోలుకు, పారిశుద్ధ్యం పనులకు, రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు. వైద్యాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ఏడాది ప్రభుత్వం తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి 60 వేల రూపాయలు మంజూరు చేసిందని, అయితే వాటిలో 30,000 రూపాయలు వెనకకు తీసుకోవడంతో అభివృద్ధి పనులకు ఆర్థిక ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. తనతోపాటు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వైద్యాధికారిని వీరి శాంతి ,స్టాఫ్ నర్సులు ,,సిబ్బంది,,పి హెచ్ సి కి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు . ప్రభుత్వ వైద్యాధికారినిగా వీరి శాంతి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి మహిళా రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నదని ఆయన తెలిపారు. సమావేశంలో వైద్యాధికారి చంద్రశేఖర్ పలు తీర్మానాలు చేస్తూ అత్యవసర మందులు కొనుగోలుకు 9,500 రూపాయలు, పారిశుద్ధ్యం తదితర అభివృద్ధి కార్యక్రమాలకు 5,000 రూపాయలు, స్టేషనరీ కొనుగోలు కొరకు 3,000 రూపాయలు, పారిశుద్ధ కార్మికురాలుగా పనిచేస్తున్న వినోదా కు వేతన బకాయిలు 24,000 చెల్లించవలసి ఉన్నదని ,అయితే ప్రస్తుతం మూడు నెలలకు సంబంధించి 11,500 చెల్లించేందుకు నిర్ణయించామని ,అలాగే తాగునీరు ఏర్పాటుకు నిధులు కేటాయిస్తూ సమర్పించిన తీర్మానాలను కమిటీ సభ్యులు ఆమోదించారు. కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత రెండు దశాబ్దాలుగా ఎక్రే ప్లాంటు మరమ్మతుల గురి నిరుపయోగంగా ఉంటుందని అందువల్ల, కొత్త ఎక్సరే ప్లాంట్ మంజూరు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానం ఆమోదించారు. గతంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్గా పనిచేసిన నాదెళ్ల పెద్ద సుబ్బరాయుడు ఆసుపత్రి అభివృద్ధికి చేసిన ఖర్చులలో ఇంకా 26,070 రూపాయలు ఆయనకు చెల్లించవలసి ఉన్నదని, సదరు మొత్తం విడతలవారీగా ఆయనకు చెల్లించేందుకు తీర్మానం ఆమోదించారు. ఆ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారిని వీరి శాంతి, పిహెచ్సి అభివృద్ధి కమిటీ సభ్యులు కొమరోలు తాసిల్దార్ తరఫున హాజరైన డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, ఎంపీడీవో చెన్నారావు, తాటిచెర్ల ఎంపిటిసి సభ్యులు కామూరి శ్రీనివాసరెడ్డి, ఫార్మసిస్ట్ ఎం రమేష్ , హెల్త్ సూపర్వైజర్లు సౌజన్య ,ఆవులయ్య, రేడియో గ్రాఫర్ నాగరాజు, స్టాఫ్ నర్సులు హసీనా, ప్రభావతి ,కొమరోలు గ్రామ సచివాలయం3 ఏఎన్ఎం మొగల్ రూబియా తో పాటు పిహెచ్సి సిబ్బంది ఇస్మాయిల్ వినోద తదితరులు పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎంపీపీ కామూరి అమూల్యను, ఎంపీడీవో చెన్నారావు, డిప్యూటీ తాసిల్దారు వెంకటయ్య తదితరులను పిహెచ్సి వైద్యులు, సిబ్బంది శాలువాలతో సన్మానించారు.

# ప్రశ్నే ప్రగతికి మూలం

## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు. పి స్వరూప రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 20**

సాయి ఒకేషనల్, రాజు పారామెడికల్ కాలేజీ ఆవరణలో జరిగిన జాతీయ శాస్త్రీయ దృక్పథపు దినోత్సవం కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శాస్త్రీయ దృక్పథం అంటే ప్రకృతిని సమాజాన్ని శాస్త్రీయ పద్ధతిలో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడం అని పేర్కొన్నారు . భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 51 ఏ ( హెచ్ )ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి తద్వారా మానవతావాదాన్ని, నూతన విషయాల పట్ల జిజ్ఞాసను ,సంస్కరణ పట్ల ఆసక్తిని అభివృద్ధి చేయాలని సూచించిందన్నారు. తన రచనలు ఉపన్యాసాల ద్వారా ప్రజల్లో శాస్త్రీయ అవగాహనను పెంచే క్రమంలో మహారాష్ట్రకు చెందిన ప్రముఖ వైద్యుడు, సామాజిక కార్యకర్త, హేతువాది, రచయిత నరేంద్ర ధబోలకర్ ప్రాణాలు కోల్పోయిన ఆగస్టు 20వ తేదీన శాస్త్రీయ దృక్పథం దినోత్సవం జరపాలని దేశవ్యాప్తంగా శాస్త్రవేత్తలు, ప్రముఖులు నిర్ణయించారన్నారు. మూఢనమ్మకాలు, చేతబడి, బాణమతి నిషేధించే చట్టం తేవాలని నిరంతరము ఆయన పోరాడే క్రమంలో ఆగస్టు 20, 2013న ఆయనను హత్య చేశారన్నారు. ఆ మరుసటి రోజే మహారాష్ట్ర ప్రభుత్వము మూఢనమ్మకాలను నిషేధిస్తూ ఆర్డినెన్స్ తీసుకొని వచ్చిందని ఆ తరువాత అది చట్టంగా మారిందన్నారు. మన రాష్ట్రంలో కూడా శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుతూ, మూఢనమ్మకాలు నిషేధిస్తూ చట్టం తేవాలని కోరారు. శాస్త్రీయ సాంకేతిక ప్రపంచంలో మనం నివసిస్తున్నాం కానీ భారత పౌరులుగా శాస్త్రీయంగా ఆలోచించడంలో, నడుచుకోవడంలో మనం వెనకబడి ఉన్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, జన విజ్ఞాన వేదిక నాయకులు కొండేటి రాజా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి విషయములో ఎప్పుడు? ఏమిటి? ఎందుకు? ఎలా? అని ప్రశ్నిస్తూ పోతే మన సమాజంలో జరిగే అనర్థాలు, అపోహలు, మూఢనమ్మకాలు నశిస్తాయన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జన విజ్ఞాన వేదిక గిద్దలూరు డివిజన్ నాయకులు డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏది నిజం ఏది అబద్ధం అనేది కనుక్కోవడం ఎలా? ఏది వాస్తవం ఏది అపోహ నిర్ణయించడం ఎలా? ఏది నిజమైన వార్త ఏది అశాస్త్రయమైన వార్త తెలుసుకోవడం ఎలా ?ఇందుకోసం మనకు శాస్త్రీయ దృక్పథం అవసరమన్నారు. శాస్త్రీయ దృక్పథం అలవడితే మన ఆలోచన పరిధి విస్తృతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ ఏ. శివశంకరరావు, అధ్యాపకులు ఓబయ్య, యేసయ్య ,సుస్మిత ,మహబూబీ, ఖలీలా ,విద్యార్థినీ విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# రైతులందరూ పంటల బీమా చేయించుకోవాలి

## వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు



**కొనకన మిట్ల పెన్ పవర్ ఆగష్టు 20**

కొనకలమెట్ల మండలంలోని గొట్లగట్టు, చినమనగుండం గ్రామాల్లో బుధవారం వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతులందరూ వేసిన ప్రతి పంటకు బీమా నమోదు చేయించుకోవాలని కోరారు.పంట బీమా గడువు తేదీని కేంద్ర ప్రభుత్వం ఈ నెల 31 వరకు పొడిగించిందని రైతులకు తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వరి ఎకరానికి రూ.860,కంది రూ.430,సజ్జ రూ.156,మిర్చి రూ.4,500,మినుము రూ.205,నువ్వులు రూ.180 రెట్లు ఇలా ఉన్నాయని తెలియచేసారు.కావున రైతులు పొలం పాస్బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా నెంబర్,పంట సాగు ధ్రువీకరణ పత్రంతో సమీప మీసేవా లేదా సిఎస్ సెంటర్లో నమోదు చేయించుకోవాలని సూచించారు.అర్హులైన కౌలు రైతులు సంబంధిత విఆర్ఓల ద్వారా కౌలు కార్డులు పొందాలని వారికి కూడా అన్నదాత సుఖీభవ వర్తిస్తుందని అలాగే బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందవచ్చని ఆయన తెలిపారు.అనంతరం పశువైద్య అధికారి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న పశువైద్య పథకాల గురించి రైతులకు వివరించారు.పశువులు అస్వస్థతకు గురైతే సమీప ప్రభుత్వ పశువైద్య ఆసుపత్రిని సంప్రదించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు,విఏలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలును నిండా ముంచటమే కూటమి లక్ష్యం

## నారా చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను ఇంటింటికి వెళ్లివరిద్దాం

## ప్రజా విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం









**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 20**

కూటమి ప్రభుత్వం మోసాలను ఇంటింటికి వెళ్లి వరిద్దామని వైఎస్ఆర్ సీపీ పార్టీ మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చింతల చెంచుగూడెం బోడే నాయకు తాండ చింతల అగ్రహారం గ్రామాల్లో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమ నిర్వహించారు. ఈ సమావేశానికి చింతల సర్పంచ్ భూమిని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్సిపి పార్టీ మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మోసం చేసి గెలిచిన తర్వాత రాష్ట్రంలో అక్రమాలు, అన్యాయాలు, అఘాయిత్యాలు అరెస్టులు పాలన చేస్తుందన్నారు. 25 లక్షల మంది పేద ప్రజలకు పక్కా గృహాలు కట్టించిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని అన్నారు. తల్లికి వందనం అంటూ అర్హులైన తల్లులకు పథకాలు ఇవ్వకుండా పంగనామాలు పెట్టారన్నారు. దీపం పథకంలో సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇస్తామని చెప్తే ఆ దీపం వెలగకుండానే ఆరిపోయిందని ఎద్దేవా చేశారు. పథకాలు పేరుతో అప్పులు, హామీలు పేరుతో అప్పులు, అమరావతి పేరుతో అప్పులు మీద అప్పులు చేయడం, అప్పులకు వడ్డీలు కట్టడానికి మళ్ళీ అప్పులు చేయడం తెచ్చిన డబ్బు ఎక్కడ అంటే సమాదానం చెప్పకుండా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా 100శాతం సంక్షేమ పథకాలు అమలు చేసిన గత ప్రభుత్వం కంటే ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకుండా 52శాతం పైగా అప్పులు చేసి ఆడబ్బు ఏంచేస్తున్నారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని నిలదీశారు. . కూటమి ప్రభుత్వం ఈవీఎంల ద్వారా అధికారంలోకి వచ్చారని ప్రజల హృదయాల్లో మాత్రం జగనన్నే ఉన్నారని అందుకే టీడీపీ కి భయం పట్టుకుని అధికారులను అడ్డుపెట్టి మన జనాలు రాకుండా అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని స్పష్టంచేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 8కి 8అసెంబ్లీ స్థానాలు వైఎస్సార్ సీపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. 2014లో బాబు మోసాలు చూశామని, 2024లో కూడా బాబు మోసగాడని నిరూపణ అయ్యిందన్నారు. పవన్ కళ్యాణ్ మార్కాపురంలో నిర్వహించిన సభలో 15 ఏళ్ళు కూటమి వి ప్రభుత్వంలో ఉంటామని చెప్పడమే జగనన్న అంటే వాళ్ళకు పట్టుకున్న భయాన్ని స్పష్టం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గుమ్మ యల్లేష్ యాదవ్. నియోజవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు వెన్న వెంకటేశ్వర రెడ్డి. మండల వాణిజ్య విభాగమ అధ్యక్షులు రావిక్రింది రామారావు సర్పంచి పిక్కిలి కోటిలింగం .దండ రమణారెడ్డి. ముసలారెడ్డి. నల్ల పోతుల వెంకటేశ్వర్లు. మాజీ ఎంపీటీసీలు కుడుముల పోతున్న. డి. పోతన్న. నెంబర్ వెంకటయ్య. గ్రామ కమిటీ అధ్యక్షులు కె కృష్ణ నాయక్. డి మల్లు నాయక్ గ్రీవెన్స్ అధ్యక్షులు డి బాలాజీ నాయక్. బాబులా నాయక్. రాంజీ నాయక్. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 20**

అందుబాటులో ఉన్న వనరులను;సమర్ధంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై మున్సిపాలిటీలు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ముఖ్యంగా పారిశుద్ధ్యము, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఒంగోలుతో పాటు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీల వారీగా కార్యాలయంలో ఉన్న;పారిశుద్ధ్య కార్మికుల వివరాలు, ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ, డ్రైనేజీలను శుభ్రం చేయటం, తాగునీటి సరఫరా పై ప్రధానంగా ఆమె సమీక్షించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ఐ.వి.ఆర్.ఎస్. ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరిస్తున్నందున పారిశుద్ధ్య ;పనుల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదు అని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ ఆయా; విషయాలలో ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనరు కె. వెంకటేశ్వరరావును కలెక్టర్ ఆదేశించారు. డ్రైనేజీలను శుభ్రం చేయటానికి నగరంలో 15 రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని చెప్పారు. పారిశుద్ధ్యం ప్రస్ఫుటంగా కనిపించేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. అన్న క్యాంటీన్లలోనూ పారిశుద్ధ్యము, మౌలిక;;సదుపాయాలు కీలకమని కమిషనర్లకు చెప్పారు. వీధి కుక్కలను కట్టడి చేయటం, వాటికి వ్యాక్సిన్ వేయించడం పైనా దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయంలో పశుసంవర్ధక శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్లకు చెప్పారు. జంతు ప్రేమికుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లతో పాటు పబ్లిక్ హెల్త్ అధికారులు కూడా పాల్గొన్నారు.


# శిద్దా శృతి సుధీర్‌కి ఘనసన్మానం



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 20**

హైదరాబాద్ రవీంద్రభారతిలో స్వర మహతి కళా పరిషత్, తెలంగాణ ప్రభుత్వ భాష మరియు సంస్కృతి విభాగం సౌజన్యంతో సృజనోత్సవ్ - 2025 జాతీయ స్థాయి పోటీ (ఆన్‌లైన్ - ఆఫ్‌లైన్), భారతీయ కళలు - సంస్కృతి ఉత్సవంలో శిద్దా శృతి సుధీర్ కు మెరిట్ సర్టిఫికేట్ అందజేసి వేదిక పై ఘనంగా సన్మానించారు.

# కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చిత్తూరు,పెన్ పవర్,ఆగస్టు 20**

కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. బుధవారం రాష్ట్రంలో తొలిసారిగా కుప్పంలో ఏర్పాటైన డిజిటల్ నర్వ్ సెంటర్ పనితీరును జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సాంకేతికత వినియోగించడంతో వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స తీసుకోవచ్చన్నారు. తద్వారా ప్రభుత్వం ప్రజలపై ఆర్థికభారం తగ్గుతుందన్నారు. ఈ కేంద్రం ద్వారా కుప్పం నియోజకవర్గ పరిధిలోని 13 పీహెచ్ సిలు,92 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. వ్యక్తిగత వైద్యరికార్డుల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా ఈకేంద్రం సేవలందించ నుందని రోగుల కన్సల్టెన్సీ సేవలను ఆయన పరిశీలించారు. డిజిటల్ నర్వ్ సెంటర్ నందు జిల్లా కలెక్టర్ హాజరు రిజిస్టర్ ను పరిశీలించి,ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని, డాక్టర్లు ఏ సమయానికి వస్తున్నారు ఎప్పుడు వెళ్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు.డాక్టర్లు అందు బాటులో ఉండి సెలవు రోజుల్లో కూడా హాజరుకావాలని,సెలవు రోజు హాజరైన డాక్టరుకి ప్రత్యామ్నాంగా ప్రత్యాయంగా ఇంకో రోజు సెలవు తీసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ నరు సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొందలపాడు, మాల్యవంతునిపాడు పొలం పిలుస్తుంది





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు20**

మార్కాపురం మండలం బొందలపాడు, మాల్యవంతునిపాడు. గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిని కే.బుజ్జి బాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజుల పాటు కురిసిన వర్షానికి వరి పొలంలో నీరు నిల్వ లేకుండా చూడాలి అని తెలియజేశారు. పోషక పదార్థలోపనివారనకు నారు పెరుగుదలకు లీడర్ నీటికి 5 గ్రాముల 19:19:19 కలిపి పిచికారి చేయాలి అని సూచించారు. నాట్లు వేసే దశ నుంచి దుబ్బుదశలో ఉన్న పొలంలో వర్షాలకి ఆకు ఎండు తెగులు వచ్చే అవకాశం ఉందని, ఈ తెగులు నివారణకు ఎకరానికి 15 కిలోల పోటాష్ ఎరువు వేయాలి. పై పాటుగా 25-30 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ ఒక గ్రామ్ ప్లాన్టామైసిన్ 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

**కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టుల క్షేత్ర సందర్శన**

కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టులు మార్కాపురం మండలంలోని నికరంపల్లి, జమ్మనపల్లి గ్రామాలలో క్షేత్ర సందర్శన చేశారు. పొలాలలో నీరు నిల్వ ఉండడం గమనించారు. ప్రతిలో నీరు నిల్వ ఉంటే చిన్న చిన్న కాలువల ద్వారా బయటికి పంపాలి అని రైతులకు తెలియజేశారు. పొలం ఆరాక 20 కిలోల యూరియా,10 కిలోల పొటాష్ ఎరువులు వేయాలి. ఈ ఎరువులు భూమిలోని తేమను లాగేస్తాయి, మొక్క పెరుగుదల బాగుంటుందని అన్నారు. రసం పీల్చే పురుగుల ఉధృతి అధికంగా ఉన్నప్పుడు ఎసిటామి ప్రైడ్ లేదా అక్టరా ఏదో ఒకటి ఎకరానికి 60 గ్రాములు పిచికారి చేసుకోవాలి. పత్తిలో ఎండు తెగులు రాకుండా సాఫ్ 1 లీటరు నీటికి 2.5 గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలి చెప్పారు. ఆకుజాతి, గడ్డి జాతి కలుపు సమస్య అధికంగా ఉన్నప్పుడు హిట్టావీడ్ 2.5 లీటర్ కి టర్గా సూపర్ 400 ఎంఎల్ కలిపి పిచికారి చేస్తే కలుపు పోతుంది అని రైతులకు తెలియజేశారు.

# ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష ఏపీవో శ్రీనివాస్ నాయక్

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 20**



మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రతి గ్రామంలో సోఫిట్స్ నిర్మించాలనే లక్ష్యంతో ముందుకెళ్లాలని ఏపీవో శ్రీనివాస్ నాయక్ అన్నారు మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మంజూరైన సోఫిట్స్ నిర్మించాలని ప్రతి గ్రామంలో 50 సోపిట్స్ నిర్మించాలనే లక్ష్యంతో వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా అమలు చేయాలని సూచించారు అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన హార్టికల్చర్ పండ్ల తోటల పెంపకంలో భాగంగా రైతు పొలాలలో మంజూరైన మొక్కలను నాటించి పూర్తిచేయాలని ఆదేశించారు రైతులకు పండ్ల తోటల పై అవగాహన కల్పించి ప్రోత్సహించాలని, పండ్లతోటలపై ఆసక్తి గల రైతులను ప్రోత్సాహిస్తూ మంజూరు చేయుటకు కృషి చేయాలని, పండ్ల తోటల సాగుతో తక్కువ పెట్టుబడితో రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలని ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడే విధంగా పనులు నిర్వహించాలని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు గ్రామాలలో ఉపాధి పనులు చేపట్టాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని తెలిపారు సమీక్షలో టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి

## ఉపరాష్ట్రపతి బరిలో తెలుగు వ్యక్తి ఉండటం గర్వకారణం-రాజకీయాలకు అతీతంగా మద్దతుగా నిలవాలి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు 20**



ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు రాష్టాలకు చెందిన ముద్దు బిడ్డ జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరు ఖరారు చేయడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ బుధవారం న ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతున్న సమయంలో న్యాయ కోవిదుడైన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా అవకాశం ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి న్యాయ కోవిదుడుగా అంచలంచలుగా అభివృద్ధి చెందిన సుదర్శన్ రెడ్డి జీవితం క్రమశిక్షణకు మారుపేరు అని తెలిపారు.ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు వ్యక్తిని ప్రకటించడం ఇండియా కూటమి కీ,తెలుగు వారిపై ఉన్న నమ్మకానికి నిదర్శనం అన్నారు.రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎలక్టోరల్ బోర్డు లోని ఓటర్లు పార్టీలు,రాజకీయాలకు అతీతంగా తెలుగు బిడ్డ గా పరిగణలోకి తీసుకొని ఆయనకు మద్దతుగా నిలవాలని కోరారు.తెలుగు రాష్టాలకు వచ్చిన అవకాశాన్ని చేజార్చవద్దని కోరారు.జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతిగా అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని సయ్యద్ జావీద్ అన్వర్ ఆకాంక్షించారు.

# నిర్ణిత టైంలో సర్వేలు పూర్తిచేయాలి








**అర్ధవీడు, పెన్ పవర్, ఆగస్టు 20**

నిర్ణిత టైం లో సర్వేలు పూర్తిచేయాలని డివిజనల్ అభివృద్ధి అధికారి బి.బాలు నాయక్ అన్నారు . బుధవారం మండల కేంద్రమైన అర్ధవీడు మండల పరిషత్ కార్యాలయం నందు ఫీల్డ్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ సర్వేలను, వర్క్ లను ఇచ్చిన వెంటనే ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని కోరారు. ఆలస్యం అయినట్లయితే లబ్ధిదారులకు నష్టం జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరరాజు మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా పూర్తి చేసినట్లయితే అభివృద్ధి ఫలాలు లబ్ధిదారులకు చేరుతాయి అన్నారు. ముందుగా అర్ధవీడు మండలం కాకర్ల గ్రామ సచివాలయాన్ని గౌరవ డివిజనల్ అభివృద్ధి అధికారి బి.బాలు నాయక్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది పనితీరుని మెరుగు పరుచుకొని అన్ని సర్వేలను సకాలంలో పూర్తి చేయ వలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్‌ను కలిసిన శివరాం







**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 20**

కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశి ను మాజీ శాసనసభ్యులు దివి శివరాం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పలు సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. శివరాం వెంట కందుకూరు అభివృద్ధి మండలి సభ్యులు తోకల వెంకటేశ్వర్లు, కాకుమాని మాధవరావు, పాలేటి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# పోలీసు శిక్షణ తరగతులకు రెండు కంప్యూటర్లను అందజేసిన ప్రకాశం కళాశాల




**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 20**

త్వరలో నెల్లూరు జిల్లా పోలీసు శిక్షణా కళాశాలలో ప్రారంభం కాబోతున్న పోలీస్ కానిస్టేబుల్ శిక్షణలో భాగంగా కానిస్టేబుల్స్ కు సైబర్ క్రైమ్ పై అవగాహన, నూతన సాంకేతికత పై శిక్షణ ఇచ్చే నిమిత్తం ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల తరపున రెండు అధునాతన కంప్యూటర్ల ను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా.కంచర్ల విజయ్ శ్రీనివాస్ నెల్లూరు జిల్లా పోలీస్ శిక్షణా కళాశాలకి అందజేయవలసిందిగా కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.మహేంద్ర నాయక్ నాయక్ కి అందజేశారు.

# కొండి కందుకూరులో పొలం పిలుస్తుంది

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 20**

కొండి కందుకూరు గ్రామంలో పోలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక రైతు సేవాకేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశం లో మండల వ్యవసాయధికారి అబ్దుల్ రహీం మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం లో లబ్ది పొందని రైతులు తగు ఆధారాలతో ఆర్ ఎస్ కే లో ఫిర్యాదు నమోదు చేసుకొని లబ్ది పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరిసేట్టివారి పాలెం సర్పంచ్ ముప్పాళ్ళ శ్రీను రైతులకు సకాలములో ఎరువులు, రాయితీ పై యంత్ర పరికరాలు అదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వి ఎ ఎ శిరిష, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతి - రాజీవ్ గాంధీ విగ్రహానికి భూమి పూజ


**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 20**

భారత దేశ మాజీ ప్రధాని మంత్రి, భారత దేశాన్ని సాంకేతికంగా, ఐటి రంగంలో ముందుకు నడిపించిన ముందు చూపు కలిగిన, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు షేక్ సైదా పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ

జయంతి సందర్భంగా ఒంగోలు పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో నూతనంగా నిర్మాణం చేయనున్న విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రక్రియలో యువకులు పాల్గొనే విధంగా 18 సంవత్సరాలకే ఓటు హక్కు ఇచ్చిన ముందుచూపు కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ప్రపంచ నాయకులు సైతం గౌరవించే విధంగా దౌత్య సంబంధాలు, విదేశాంగ విధానంతో భారత దేశ కీర్తి ప్రతిష్ఠలు పెంచారు అని అన్నారు. పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుకు అందరూ కలిసి రావాలన్నారు. బడుగుబలహీన వర్గాల ఉన్నతికి రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కేకేసీ చైర్మన్, దర్శి నియోజకవర్గ కోఆర్డినేటర్ కైపు వెంకట కృష్ణా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు తుర్కపల్లి నాగ లక్ష్మీ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి.. యర్రగొండపాలెం నియోజకవర్గ



కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్, కొండపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీపతి సతీష్, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మన్నం ప్రసన్న రాజు, జిల్లా పార్టీ కేకేసీ అధ్యక్షులు ఉంగరాల శ్రీను, జిల్లా పార్టీ కంట్రోల్ రూమ్ చైర్మన్ బొడ్డు సతీష్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఉద్దండి మల్లికార్జున, జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు కొండ్రగుంట సుబ్బారావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వర రావు, జిల్లా పార్టీ జనరల్ సెక్రటరీ ఇరిగినేని నరసయ్య, పైనం మధు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పాలిటి మహేష్, జిల్లా పార్టీ బిసి సెల్ ఉపాధ్యక్షులు ఈమని కోటేశ్వరరావు



ఒంగోలు రూరల్ మండల అధ్యక్షులు తెలగతోటి బుజ్జి, మద్దిపాడు మండల పార్టీ అధ్యక్షుడు గురు బాబు తదీతరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ వెంటనే పునర్దించాలి

## వైసిపి వికలాంగుల విభాగం అధ్యక్షులు బద్దిపూడి ప్రభాకర్ రావు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 20:**



కూటమి సర్కారు తొలగిస్తున్న పెన్షన్ వెంటనే పునరుద్దించాలని, దివ్యాంగులను టార్గెట్గా చేసుకొని ఎడాపెడా పెన్షన్ లను తొలగించడం సరైనది కాదని కందుకూరు నియోజకవర్గం వైయస్సార్సీపి వికలాంగుల విభాగం అధ్యక్షులు బద్దిపూడి ప్రభాకర్ రావు ఒక ప్రకటనలో అన్నారు. సదరం సర్టిఫికెట్లు గతంలో ప్రభుత్వ వైద్యులే పరీక్షలు చేసి వైకల్యాన్ని నిర్ధారిస్తూ ధ్రువీకరించి సర్టిఫికెట్లు మంజూరు చేస్తే ఇప్పుడు కూటమి ప్రభుత్వం కోతలు పెట్టి శాతాన్ని తగ్గించి పెన్షన్ లను తగ్గించుకునే ప్రయత్నం చేస్తుంది. వైయస్ జగన్ రాష్ట్రంలో ప్రతి వికలాంగుడికి పెన్షన్ ఇచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపగా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే లక్షల మందికి పెన్షన్ తొలగించి వారిని ఆవేదనకు గురి చేశారు. కూటమి ప్రభుత్వం సామాజిక పెన్షన్స్ తొలగించాలని టార్గెట్ పెట్టుకొని దానిలో భాగంగా వికలాంగుల వైకల్యం శాతాన్ని తగ్గించి పింఛనలకు అనర్హులంటూ వికలాంగులకు, లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసి పింఛన్లు తీసి వేస్తున్నారు. అర్హులైన పింఛనుదారులకు కూడా నోటీసులు ఇచ్చి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిప్పడంతో వికలాంగులు ఆవేదనతో తల్లడిలిపోతున్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం వికలాంగుల పట్ల మానవత్వాన్ని ప్రదర్శించి తొలగించిన వికలాంగుల పెన్షన్లను పునర్దించాలని డిమాండ్ చేస్తున్నారు. పెన్షన్లు తొలగించిన దివ్యాంగులు అప్పీల్ చేసుకోవాలని ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ, సదరం క్యాంపులు చుట్టూ వికలాంగులను పలుమార్లు తిప్పి వారిని నానా ఇబ్బందులకు గురి చేయటం సరైనది కాదని ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గం వైయస్సార్సీపి వికలాంగుల విభాగం అధ్యక్షులు బద్దిపూడి ప్రభాకర్ రావు విమర్శించారు.

# చౌకీవాలా కాదు చోర్ వాలా


*- మోదీ పాలనపై విరుచుకుపడ్డ రచయిత, సాహితీవేత్త, కవి జయరాజ్*

*- ఘనంగా ప్రారంభమైన ఒంగోలు కళా ఉత్సవాలు*

*- ఆకట్టుకుంటున్న కళారూపాలు*





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 20**

భారతదేశ ప్రధాని మోదీ దేశానికి చౌకి దార్ కాదని, చోర్ దార్ అని ప్రముఖ గాయకులు, రచయిత, సాహితీవేత, ప్రకృతి ప్రేమికులు జయరాజ్ పేర్కొన్నారు. ఒంగోలులోని సివియన్ రీడింగ్ రూమ్ హాలులో ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర 18వ మహాసభలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఒంగోలు కళా ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జయరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని దేశాలలో ధనిక వర్గం, పేద వర్గం అనేవి రెండుగా ఉన్నాయని, ఆయా దేశాలలో సమ సమాజం నిర్మించడం కమ్యూనిస్టులకు పోరాటాల మార్గము కొంతమేర అనువుగా ఉండేటన్నారు. అయితే భారతదేశంలోకి వచ్చేసరికి కమ్యూనిస్టులకు పేద ధనిక వర్గాల తో పాటుగా కులం, మతం పెద్ద అడ్డుగోడ లుగా నిలిచాయ అన్నారు. వీటిని చేదించుకుంటూ ముందుకు స్వాగతం కత్తి మీద సాము వంటిది అన్నారు. అలాంటి సమాజంలో కమ్యూనిస్టు పార్టీలు పేదలను చైతన్య పరుస్తూ, మాట రాని వాడికి గొంతుకుని, హక్కులను తెలియజేస్తూ, ప్రశ్నించడం నేర్పుతూ, చైతన్య పరుస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. పది సంవత్సరాల కాలంలో బిజెపి సాధించింది ఏమీ లేదన్నారు. ప్రకృతి ప్రేమికులు కమ్యూనిస్టులు అన్నారు. అటువంటి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఒక వైపు పార్టీగా, పోరాటాలు సాగిస్తూ, మరోవైపు ప్రజానాట్యమండలిగా ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతూ ఉండటం అభినందనీయమన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని ఈ సందర్భంగా కోరారు. ప్రారంభ ఉపన్యాసం చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కమ్యూనిస్టులకి కీలక పాత్ర అన్నారు. ప్రజల హక్కుల కోసం, కార్మిక చట్టాల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘన చరిత్ర సిపిఐ ది అన్నారు. అలాగే ప్రకాశం జిల్లాకి చెందిన ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు సినీ దర్శకులు టి కృష్ణ నటుడు మాదాల రంగారావు, మాదాల రవి, దర్శకులు బాబ్జి, గాయకులు వందేమాతరం శ్రీనివాస్, నటులు అజయ్ ఘోష్ వంటి ఎంతోమంది కళాకారులను సినీ రంగానికి అందజేసిన ఘనత ఏపీ ప్రజానాట్యమండలికి దక్కుతుందని, అన్న నల్లూరి వెంకటేశ్వర్లు దక్కుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభ సందర్భంగా ఒంగోలుకు వస్తున్న కళాకారులను ప్రజలు ఆదరించాలని, వారి కళారూపాలను తిలకంచాలని, కళలలో మమేకం కావాలని పిలుపునిచ్చారు. 23వ తేదీ నుండి జరుగుతున్న సిపిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కళ కళ కోసం కాదు ప్రజల కోసం అని చాటి చెప్పింది భారత కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. ఈనెల 23 24 25 తేదీలలో ఒంగోలు జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం కావాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజారాజ్యమండలి కళాకారులు చేయడం మూడు రోజులు పాటు ఒంగోలులోని సివిఎన్ రీడింగ్ రూమ్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ సభనుద్దేశించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్ రామకృష్ణ, కోశాధికారి శామ్యూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆట, పాట, మాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన జముకుల వాయిద్యకారులు ఆశ్రియ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# కాశీవలి నూతన గృహప్రవేశానికి హాజరైన కందుల రామిరెడ్డి దంపతులు






**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ ఆగస్టు20**

మార్కాపురంలోని కొండపల్లి రోడ్డులో టీడీపీ నాయకుడు కాశీవలి నూతన గృహప్రవేశానికి మార్కాపురం మాజీ జెడ్పీటీసీ కందుల రామిరెడ్డి దంపతులు హాజరయ్యారు. కందుల రామిరెడ్డి కి అత్యంత సన్నిహితుడు డి చిన్న మస్తాన్ సోదరుడు డి కాశివలి ఈ గృహప్రవేశానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాశీవలి మాట్లాడుతూ తన గృహా ప్రవేశానికి దంపతులిద్దరూ రావడం ఆనందంగా ఉందన్నారు. కాశీవలి కుటుంబ సభ్యులు రామిరెడ్డి దంపతులను సన్మానించారు. భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చెందాలని రామిరెడ్డి దంపతులు కాశివలినీ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో డి. చిన్న సుభాని, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 22 న శ్రీగిరిలో సువాసినులచే కుంకుమార్చన

*- శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి*

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 20**



శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని ఈ నెల 22 వ తేదీ ఉదయం 9 గంటలకు ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కల్యాణ మండపంలో సువాసినులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడించారు. ఇందుకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజకు సంబంధించిన వస్తువులతో పాటు శ్రీ వారి, అమ్మవారి రూపులను అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 22 వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కల్యాణ మండపంలో జరిగే సామూహిక సువాసినీ కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన దలచిన మహిళలు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## శివుని సేవలో హర్యానాకు చెందిన సోము వీర్ బాబా కాళిదాసు



**శ్రీ కాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 20 :**
శ్రీకాళహస్తీశ్వరాలయనికి హర్యానా మండలాధీశుడు దేశంలోని 18 మండలాధీసులలో ఒకరైన హర్యానాకు చెందిన సోము వీర్ బాబా కాళిదాసు బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చారు. శిష్యులతో కలిసి వచ్చిన ఆయనకు దేవస్థా హర్యానాకు చెందిన హర్యానాకు చెందిన హర్యానాకు చెందిన నం అధికారులు ప్రత్యేక దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులతో పాటు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యదర్శి అయితా మురళీకృష్ణ కూడా స్వాగతం పలికారు. మండలాధీశుడు ఆశీస్సులు అందజేశారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# భరతమాత ముద్దుబిడ్డ రాజీవ్ గాంధీ

### తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడ పేరు చిట్టిబాబు

### ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు...







**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 20**
భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను తిరుపతిలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న శ్రీ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ దేశంలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు దేశాభివృద్ధికి పునాదులు వేసిన గొప్ప నాయకుడు భరతమాత ముద్దుబిడ్డ రాజీవ్ గాంధీ అని కొనియాడారు. 1984 నుండి 1989 వరకు;భారతదేశ ప్రధానమంత్రిగా దేశాభ్యున్నతికి పాటుపడ్డారని కొనియాడారు. 40 సంవత్సరాల వయసులో అతి పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా కొనసాగారని చెప్పారు. రాజీవ్ గాంధీ భారతదేశంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని;వాటిలో కౌమార బాలికల సాధికారత కోసం రాజీవ్ గాంధీ పథకం, రాజీవ్ గాంధీ మహిళా వికాస్ పరియోజన, రాజీవ్ గాంధీ ఈక్విటీ సేవింగ్స్ స్కీమ్, రాజీవ్ గాంధీ సామాజిక భద్రతా పథకం, మరియు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాలని వివరించారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు, ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చిన వారికి ఆర్థిక సహాయం అందించడానికి ఈ పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ డెవలప్మెంట్, రాజీవ్ గాంధీ ఎంటర్ప్రెన్యూర్షిప్ ప్రోగ్రామ్,;మరియు ఇతర ప్రాంతీయ పథకాలను ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శనం చేసారని కొనియాడారు. నాడు ఆయన తీసుకునన్న నిర్ణయాలు నేటి పాలకులు అనుసరించండం జరుగుతోందని తెలిపారు. రాజీవ్ గాంధీ అణ్వాయుధాలు లేని ప్రపంచం కోసం పరితపించారని అన్నారు. ఆధునిక విజ్ఞానం మనిషి మనుగడకు దోహదపడాలని వినాశనానికి కాదని ప్రపంచానికి చాటాలని అన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ తీసుకున్న మొదటి చర్య జనవరి 1985లో పార్టీ;ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. రాజకీయ నాయకులు నీతి నిజాయితీగా పనిచేయాలని ఆనాడే తన నిర్ణయాలతో రాజీవ్ గాంధీ నిరూపించారని తెలిపారు. రాజీవ్ గాంధీ దేశ ప్రధాని గా సైన్స్, టెక్నాలజీ మరియు అనుబంధ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించడం వల్లే నేడు మనదేశం ప్రపంచంలో అగ్రగామిగా ఎదుగుతోందని వివరించారు. తన తుది శ్వాస వరకు దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిత్తూరు శివశంకర్ మాట్లాడుతూ 1986లో భారతదేశం అంతటా ఉన్నత విద్యా కార్యక్రమాలను ఆధునీకరించడానికి, విస్తరించడానికి ఆయన, జాతీయ విద్య విధానాన్ని ప్రకటించి దేశంలో అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. 1986లో ఆయన;జవహర్ నవోదయ విద్యాలయ;వ్యవస్థను స్థాపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షుడు పార్థసారథి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, బీసీ సెల్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బైలు గోపి గౌడ్, ఎస్టి విభాగం జిల్లా అధ్యక్షుడు జ్యోతిశ్వర్ నాయక్, మైనారిటీ విభాగం తిరుపతి నగర అధ్యక్షుడు సలీముల్లా, ఎస్సీ విభాగం రాష్ట్ర మాజీ కన్వీనర్ బోయన నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా పనులను పరిశీలించిన జిల్లాకలెక్టర్

### కుప్పంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన



**చిత్తూరు,పెన్ పవర్, ఆగస్టు 20:**
కుప్పం నియోజకవర్గంలోని చివరి చెరువు అయిన పరమ సముద్రం చెరువు నందు హంద్రీనీవా పనులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా పరమ సముద్రం చెరువు వద్ద జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. హంద్రీ-నీవా జలాలతో కుప్పం నియోజకవర్గం లోని 430 చెరువులు నింపనున్నారన్నారు.ఈ నేపథ్యంలో చెరువుల సామర్థ్యం,చెక్ డ్యాంలను బాగు చేయడం,నీటినిల్వలో ఎలాంటి లోపాలు ఉండకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లను ఆదేశించారు.త్వరలో ముఖ్యమంత్రి పర్యటన ఉంటుందని తెలిపారు. పరమసముద్రం చెరువు నందు బహిరంగ సభ, జలహారతి, పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సంబంధిత ఇంజనీర్లు అందరూ జాగ్రత్తగా మీ విధులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ తెలుగు గంగా ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ ఎమ్.ఎల్. ఎన్.వరప్రసాద్,హెచ్ ఎన్.ఎస్.ఎస్.ఎస్.ఈ విటల్ ప్రసాద్,కుప్పం హెచ్.ఎన్.ఎస్.ఎస్. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే గోవర్ధన గిరిధరరావు,రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుద్రకోట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**కావలి :పెన్ పవర్-( ఆర్సి ఇంచార్జ్ ) ఆగస్టు 20**
కావలి రూరల్ మండల పరిధిలోని రుద్రకోట గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ ఏడిఏ సిహెచ్ నాగరాజు, మండల వ్యవసాయ అధికారి ఏ లలిత, ఉద్యాన వన శాఖ అధికారి ఏం సుధామయి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడిఏ నాగరాజు మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో అవలంబిస్తున్నటువంటి పథకాల గురించి వివరించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి ఏ లలిత మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతులకు ఉన్నటువంటి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. అలాగే అన్నదాత సుఖీభవ ఎవరు అర్హులు ఎవరు అనర్హులు అనే విషయాన్ని కూడా రైతులకు క్షుణ్ణంగా వివరించారు. అన్నదాత సుఖీభవ పథకానికి ఈరోజు చివరి తేదీ కాబట్టి రైతులు అందరు కూడా ఈ గ్రీవెన్స్ మార్టిల్లో వాళ్ళ యొక్క గ్రీవెన్స్ రానటువంటి రైతులు ఎవరైనా ఉంటే వాళ్ళు గ్రీవెన్స్ పెట్టుకోవాల్సిందిగా రైతులను కోరడం జరిగింది. అంతేకాకుండా ప్రభుత్వం తరఫున రాబోయే రోజుల్లో యూరియా సరఫరా అనేది తగ్గుతూ ఉంటుంది కాబట్టి రైతులందరూ కూడా పై పాటుగా వేసే రసాయన ఎరువుల వాడకాన్ని మరి ముఖ్యంగా యూరియా వాడకాన్ని తగ్గించుకోవాలని దానికోసం గా ప్రభుత్వం ఇచ్చేటటువంటి జీలగలు, జనము, పిల్లి పెసర, వీటిని వేసుకోవాలని అలాగే ప్రకృతి వ్యవసాయం వారు సరఫరా చేస్తున్నటువంటి పిఎండిఎస్ కిడ్స్ ని ఈ కిట్టు లో 30 రకాల విత్తనాలను కలిపి ఒక కిట్టుగా తయారు చేయడం జరుగుతుందని ఇది 650 రూపాయలకు 10 కేజీలు చొప్పున ప్రకృతి వ్యవసాయం వారు రైతులకి అందజేస్తున్నారని ఈ కిడ్స్ వేసుకోవడం వల్ల నేల అనేది సారవంతంగా అవుతుందని దాని ద్వారా పైపాటిక వేసే రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకుంటూ పంట దిగుబడి పెంచుకోవాలని రైతుల్ని కోరడం జరిగింది. హార్టికల్చర్ సంబంధించిన ఉద్యానవన అధికారి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ కు సంబంధించిన పథకాలను రాయితీలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, గ్రామస్థాయి నాయకులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ నామినేషన్ల ను వేగవంతం చేయండి



**శ్రీ కాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 20 :**
పుత్తూరు డివిజన్ లోని అన్ని యాజమాన్యాల సైన్స్ ఉపాధ్యాయులతో ఇన్స్పైర్ అవార్డ్స్2025 నామినేషన్ల ఒక రోజు శిక్షణా తరగతులు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, శ్రీకాళహస్తిలో జరిగింది.సమావేశానికి జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్ ,ఎంఈఓ లు శ్రీమతి భువనేశ్వరి, భారతి, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటయ్య, పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఇన్నోవేషన్ ఐడియా బాక్స్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పాఠశాల నుండి విద్యార్థుల వినూత్న ఆలోచనలతో కూడిన ఎగ్జిబిట్లతో 5 నామినేషన్లు చేయించాలని కోరారు. శిక్షణా కార్యక్రమంతో పాటు అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కోఆర్డినేటర్లు వీరేశ్ మరియు ప్రేమ కుమార్ లు పై శిక్షణ ఇవ్వడం జరిగింది. రిసోర్స్ పర్సన్స్ కామాక్షయ్య, డాక్టర్ .సుబ్రమణ్య శర్మ, లింకన్ , రుద్రయ్య, మూర్తి, స్టాలిన్ , పాల్గొన్నారు.

## ఆర్థిక అసమానతలు తొలగించేందుకే

## పి 4- మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా



**నాయుడుపేట, పెన్ పవర్, ఆగస్టు 20**
సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పి 4 ను అమలు చేస్తుందని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్. ఫజులుల్లా తెలియజేశారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో స్వర్ణకెరటాలు ప్రతినిధితో మాట్లాడారు. నాయుడుపేట మున్సిపాలిటీలో మార్గదర్శకుల సహకారంతో బంగారు కుటుంబాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు.పి 4 పేదరిక నిర్మూలనకు ఎంతగానో దొహదం చేస్తుందన్నారు. నాయుడుపేట మున్సిపాలిటీలో పి 4 సర్వే పూర్తి చేసామని తెలియజేశారు. నాయుడుపేట మున్సిపాలిటీలోని 25 వార్డుల్లోని13 సచివాలయాల పరిధిలో 1057 బంగారు కుటుంబాలకు గాను 1608 మంది సభ్యులను గుర్తించినట్లు తెలిపారు. అలాగే వారికి నైపుణ్య అభివృద్ధి పరంగా సహాయ సహకారాలు అందించేందుకు 166 మంది మార్గదర్శకులను ఎంపిక చేసినట్లు తెలిపారు.మేనకూరు సెజ్ లోని 13 పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి మున్సిపాలిటీ పరిధిలోని 13 సచివాలయాల్లో ఉన్న బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు సహకరించాలని కోరినట్లు తెలిపారు.తాను చీమకుర్తి,రాజంపేట,అద్దంకి, మార్కాపురం, నెల్లూరు కార్పొరేషన్ నుడా, చీరాల, బాపట్ల,కావలి, ఆత్మకూరు మున్సిపాలిటీలో పనిచేసే విశిష్ట సేవలు అందించిన నేపథ్యంలో అనేక అవార్డులు అందుకోవడం జరిగిందని తెలియజేశారు.ఇరుకు గదుల్లో ఉన్న చీమకుర్తి, రాజంపేట, అద్దంకి, మార్కాపురం మున్సిపాలిటీ కార్యాల యాలకు తన పదవీకాలంలో అన్ని హంగులతో నూతన భవనాలు నిర్మించడం జరిగిందన్నారు.అలాగే ఇరుకు గదుల్లో శిథిలావస్థలో ఉన్న నాయుడుపేట మున్సిపాలిటీ భవనం కు నూతన భవనం ఏర్పాట్లు చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.పట్టణంలోని పాత తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ భవనానికి కేటాయించిన 43 సెంట్లు స్థలాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.తాము స్వాధీనం చేసుకున్న స్థలంలో ఉన్న పాత తాసిల్దార్ భవన శిథిలాలను తొలగిస్తున్నట్లు తెలియజేశారు. త్వరలో భవన నిర్మాణ పనులు చేపట్టి వీలైనంత త్వరగా అన్ని హంగులతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.

## ఘనంగా మాజీ ప్రధానమంత్రి

## రాజీవ్ గాంధీ 82 వ జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 20 :**
రాజీవ్ గాంధీ నివాళులర్పించిన శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. వారు మాట్లాడుతూ భారతదేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబం వారిదని భారత దేశ సాంకేతిక విప్లవానికి ఆధ్యుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ గారని అతి చిన్న వయసులో ప్రధాని పదవి చేపట్టి పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి విద్యావ్యవస్థలో సమూలమైనటువంటి మార్పులకు కారకుడైన మహనీయుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ గారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం, నాగరాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



## బొమ్మిదొడ్డి చెరువు పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన డిఆర్ఓ

### చెరువులో అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశం





**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 20**

పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మిదొడ్డి చెరువు పరివాహక ప్రాంతాలను బుధవారం జిల్లా రెవిన్యూ అధికారి మోహన్ కుమార్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చెరువు ప్రక్కన అక్రమాలను తొలగించాలని కమిషనర్ రమణారెడ్డికి సూచించారు.చెరువు పరివాహక ప్రాంతపు ప్రదేశంలో ఎలాంటి కట్టడాలు ఉన్నా తొలగించాలని,ముంపు ఏర్పడితే పరిస్థితి మరోలా ఉంటుందని కొంత మందిని హెచ్చరించారు. అక్రమంగా నిర్మించిన కట్టడాల వైపు పరిశీలిస్తూ,నిర్మాణాలు జరిపిన వారిని హెచ్చరిస్తూ,పలు సూచనలతో కూడిన అవగాహన కల్పించారు. ఆదేశాలను ఖాతరు చేయని వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.కావున అక్రమంగా ప్రభుత్వ ఆస్తులపై ప్రవేశిస్తే కఠిన చర్యలు తప్పవని, హెచ్చరించారు.ఇందులో ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి,తసీల్దార్ ఇన్బనాథన్ మరియు మున్సిపల్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చిత్తూరు,పెన్ పవర్,ఆగస్టు 20**

కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. బుధవారం రాష్ట్రంలో తొలిసారిగా కుప్పంలో ఏర్పాటైన డిజిటల్ నర్వ్ సెంటర్ పనితీరును జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సాంకేతికత వినియోగించడంతో వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స తీసుకోవచ్చున్నారు. తద్వారా ప్రభుత్వం ప్రజలపై ఆర్థికభారం తగ్గుతుందన్నారు. ఈ కేంద్రం ద్వారా కుప్పం నియోజకవర్గ పరిధిలోని 13 పీహెచ్ సిలు,92 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. వ్యక్తిగత వైద్యరికార్డుల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా ఈకేంద్రం సేవలందించనుందని రోగుల కన్సల్టెన్సీ సేవలను ఆయన పరిశీలించారు. డిజిటల్ నర్వ్ సెంటర్ నందు జిల్లా కలెక్టర్ హాజరు రిజిస్టర్ ను పరిశీలించి,ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని, డాక్టర్లు ఏ సమయానికి వస్తున్నారు ఎప్పుడు వెళ్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు.డాక్టర్లు అందు బాటులో ఉండి సెలవు రోజుల్లో కూడా హాజరుకావాలని,సెలవు రోజు హాజరైన డాక్టరుకి ప్రత్యామ్నాంగా ప్రత్యాయంగా ఇంకో రోజు సెలవు తీసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ నరు సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్లు తొలగించొద్దు

**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 20 :**

వికలాంగుల పెన్షన్లు తొలగించొద్దని కెవిపిఎస్ జిల్లా నాయకులు సంక్రాంతి వెంకటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో బుధవారం కెవిపిఎస్, డప్పు కళాకారుల సంఘం జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఓవైపు పెన్షన్ నగదు పెంచామంటూనే మరోవైపు తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అన్యాయమని వెంకటయ్య అన్నారు. వికలాంగులకు సామాజిక భరోసా పెన్షన్ పేరుతో నెలకు రూ.6 వేలు ఇవ్వడం ఇష్టం లేక చంద్రబాబు ప్రభుత్వం వికలత్వ పర్సెంటేజీలు పేరు చెప్పి అన్యాయంగా తొలగింపు కార్యక్రమానికి దిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలకు జిల్లా వ్యాప్తంగా 30 వేల మంది వికలాంగులు తమ పెన్షన్ హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదేంటని అడిగిన వికలాంగులకు మళ్లీ సదరం క్యాంపుకు వెళ్లి ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకోండంటూ ఉచిత సలహాలివ్వడం అన్యాయమని వాపోయారు. వికలాంగులు మళ్లీ సదరం క్యాంపు నుంచి ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే కనీసం ఆరు నెలల సమయమైనా పడుతుందని వివరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రద్దయిన పెన్షన్లను పునరుద్ధరించాలని కోరారు. లేకుంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పెంచలయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.




# రెక్కీ నిర్వహించింది ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డిని అంతమొందించడానికే.

# అనుమతి లేకుండా ప్రైవేట్ స్థలాల్లో డ్రోన్‌ల వినియోగం తప్పు కాదా?

**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ ) ఆగస్టు 20**

అన్నవరం క్వారీ వద్ద మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు రెక్కీ నిర్వహించింది కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ని అంతమొందించడానికేనని తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు తెలిపారు. బుధవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి, బిజెపి, జనసేన నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నవరంలోని క్వారీ వద్దకు ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి వస్తున్నారన్న సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే అనుచరులను, ఇంటి మనుషులను, రౌడీ షీటర్ లను పురమాయించి డ్రోన్ల సాయంతో వెతకడం ప్రారంభించారని అన్నారు. ఎమ్మెల్యే ఎక్కడున్నాడో తెలిస్తే దాడి చేయడానికి సులభం అవుతుందని డ్రోన్లను వాడటం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే సిబ్బంది డ్రోన్లను కనిపెట్టి వారిని అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. వారిని అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించడం జరిగిందని, పోలీసులకు కొందరు దొరకగా, మరికొందరు పారిపోవడం జరిగిందన్నారు. మైనింగ్ తవ్వకాలను తెలుసుకోవడానికి డ్రోన్ వినియోగించామని మాజీ ఎమ్మెల్యే



ప్రతాప్ రెడ్డి చెప్పటం హాస్యాస్పదమన్నారు. అనుమతి లేకుండా ప్రైవేట్ స్థలాల్లో డ్రోన్ల వినియోగం తప్పు కాదా? అని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో దాడులు, దోపిడీ తప్ప మరేమి లేదన్నారు. ఎన్టిఆర్ విగ్రహం కూల్చి వేత నుండి అమృత్ పైలాన్ విధ్వంసం వరకు అన్నీ కూల్చివేతలేనన్నారు. గ్రావెల్, ఇసుక దోపిడీ తప్ప గతంలో అభివృద్ధి లేదన్నారు. గంజాయి వనంగా కావలి ని మార్చేశారని అన్నారు. ప్రస్తుతం ఏడాది లోనే ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ఆయనపై హత్యాయత్నానికి ఒడిగట్టారని అన్నారు. దళితులను మాజీ ఎమ్మెల్యే పావుగా వాడుకుంటున్నారని, దళితులను కేసుల్లో ఇరికిస్తూ ఆయన మాత్రం హాయిగా నిద్రిస్తున్నారని తెలిపారు. హత్యాయత్నానికి పూనుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని కావలిలో ప్రశాంత వాతావరణ నెలకొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తట్టపర్తి వాసు, తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, కండ్లగుంట మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్ దావులూరు దేవకుమార్, ఎల్లంటి వెంకటేశ్వర్లు, జనిగర్ల మహేంద్ర యాదవ్, జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విటల్, బీజేపీ జిల్లా నాయకులు బెల్లంకొండ మాల్యాద్రి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట సబ్‌డివిజన్‌లో డ్రోన్ కెమెరాలతో బీట్




**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 20**

జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు రేణిగుంట సబ్‌డివిజన్‌లో డ్రోన్ కెమెరాలతో బీట్ నిర్వహించబడింది. రేణిగుంట సబ్‌డివిజన్ పరిధిలో మెర్లపాక, బండారుపల్లె, ముసలిపేడు, కందాడు, రామలింగాపురం ప్రాంతాల్లో ఈ బీట్లు నిర్వహించారు. ముసలిపేడు గ్రామ పొలాల్లో గుంపుగా కూర్చుని పేకాట ఆడుతున్న వారిని డ్రోన్ కెమెరా గుర్తించింది. ఈ నేపథ్యంలో, స్థానిక ఏర్పేడు పోలీసులు సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ – డ్రోన్ కెమెరా ఇన్‌చార్జ్ వినోద్ కుమార్ గారి పర్యవేక్షణలో 10 మంది పోలీసు సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న ప్రాంతానికి వెళ్తున్న సమయంలో మూడు ప్రదేశాలలో పేకాట నిర్వాహకులకు ఇన్‌ఫార్మర్లు ఉన్నట్లు గుర్తించి, వారిని ముందుగా అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత, పొలాల వద్దకు వెళ్తున్న పోలీసులను చూసి పేకాట ఆడుతున్నవారు పరుగులు తీశారు. అయితే, పోలీసులు చాకచక్యంగా వెంటాడి 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.2,36,740 నగదు, 12 సెల్‌ఫోన్లు, నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న వారిలో తిరుపతికి చెందిన ఇద్దరు, కడప జిల్లాకు చెందిన ఐదుగురు, అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన ఇద్దరు, కోడూరుకు చెందిన ఒకరు, కలకడకు చెందిన ఒకరుగా గుర్తించారు. వీరందరిని ఏర్పేడు పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. మిగిలిన తొమ్మిది మందిని పట్టుకునే ప్రయత్నం కొనసాగుతోంది. తిరుపతి జిల్లాలో ఎక్కడైనా పేకాట నిర్వహించినా, పేకాట ఆడిన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 10 డ్రోన్ కెమెరాలతో ప్రతి డివిజన్‌లో పగలు, రాత్రి బీట్లు ఏర్పాటు చేసి, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న నిర్మానుష ప్రాంతాలపై నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు.

## మా కడుపులు కొట్టొద్దు...రోడ్డున పడేయొద్దు

### విన్ టెక్ పరిశ్రమ వద్ద ఉద్యోగుల ఆందోళన

**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 20**

ఉత్పత్తి..ఉపాధి..ఆర్థిక స్వావలంబన పేరిట పురుడు పోసుకుంటున్న కార్పొరేట్ పరిశ్రమల అసలు రంగు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. పరిశ్రమ యాజమాన్యాల మోసాలను గుర్తిస్తున్న ఉద్యోగులు, కార్మికులు ఆందోళన బాటపడుతున్నారు. మొన్న కార్బన్ – నియో లింక్ పరిశ్రమ యాజమాన్య మోసానికి వ్యతిరేకంగా కార్మికులు ఆందోళన బాట పట్టగా తాజాగా విన్ టెక్ ఎలక్ట్రానిక్ పరిశ్రమ ఉద్యోగులు రోడ్డెక్కారు. బుధవారం సాయంత్రం పరిశ్రమ ఎదుట బైఠాయించి మా కడుపులు కొట్టొద్దు.. రోడ్డున పడేయొద్దంటూ నినాదాలు చేశారు. బాధిత ఉద్యోగుల కథనం మేరకు.. తిరుపతి– రేణిగుంట ఇండస్ట్రియల్ కారిడార్ కు అనుబంధంగా నెలకొల్పిన విన్ టెక్ ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమ–1, 3లలో 200 మంది ఉద్యోగులు, 2 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. అయితే పరిశ్రమ లాభాల్లో నడుస్తున్న వేళ ఈ ఏడాది ఏప్రిల్ లో లక్సేర్ కంపెనీతో వింటెక్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. కార్మికులు, ఉద్యోగుల తో పాటు ఆస్తులు, ముడి సరుకును బేరానికి పెట్టింది. జూన్ 10వ తేదీన అగ్రిమెంట్ ను కుదుర్చుకోగా, జూలై 2వ తేదీన లక్సే ర్ కంపెనీ యాజమాన్యం మీరంతా ఇకపై మావాలంటూ ప్రకటన విడుదల చేసింది. జూలై 31వ తేదీన లాకౌట్ చేస్తున్నట్లుగా ప్రకటిస్తూ లక్సేర్ యాజమాన్యం కార్మికులు, ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ క్రమంలో 2 వేల మంది కార్మికులను విధుల నుంచి తొలగించగా, 200 మంది ఉద్యోగులను మాత్రం యధాతథంగా ఉంచింది. అయితే పరిశ్రమలో ఉత్పత్తులు జరగకున్నా వింటెక్ పరిశ్రమే ఉద్యోగులకు వేతనాలు చెల్లించింది. ఆగస్టు నెల కూడా తామే వేతనాలు చెల్లిస్తామంటూ హామీ ఇచ్చింది. సెప్టెంబరు నెల నుంచి మీ బాధ్యత మాది కాదంటూ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా



ఇటీవల విన్ టెక్ పరిశ్రమపై జీఎస్టీ దాడులు జరగడంతో కేంద్రానికి రూ. 250 కోట్లు ఎగ్గొట్టడంతో పరిశ్రమ విశ్వసనీయత దెబ్బతిందనీ, కొనుగోలు జరగలేదని లక్సేర్ తెలిపింది. అందుకే తమ ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నామనీ, మీరు మరో దారి చూసుకోవాలంటూ ఉద్యోగులకు తేల్చి చెప్పింది. అంతేకాకుండా ప్లాంట్–1లో ఉన్న ముడి సరుకును బయటకు తరలించింది. దీంతో ఉద్యోగులంతా తిరగబడ్డారు. మా ఉద్యోగాలకు భద్రత కల్పించాలంటూ రోడ్డు ఎక్కడం గమనార్హం.

**ఉద్యోగులను కొనసాగించాలి:సీఐటీయూ**

విన్ టెక్(లక్సేర్) పరిశ్రమ వద్ద ఆందోళన చేపడుతున్న ఉద్యోగులను సిఐటియు నాయకులు పరామర్శించారు. వారికి మద్దతుగా నిలబడ్డారు. ఒప్పందం మేరకు లక్సేర్ కంపెనీ ఉత్పత్తులను ప్రారంభించాలనీ, ఉద్యోగులను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లాకౌట్ నేపథ్యంలో ఉపాధి కోల్పోయిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సూచించారు. లేకుంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, జయచంద్ర, మునిరాజా, కరిముల్లా, సెల్వం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పై కేసు నమోదు

### -వివరాలు వెల్లడించిన డిఎస్పి శ్రీధర్




**కావలి :పెన్ పవర్ :-(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 20**

కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని హత్య చేయాలనే ఉద్దేశంతో జలదంకి మండలం అన్నవరం క్వారీ వద్ద రెక్కీ నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులు వారిని పంపించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై గురు రాఘవేంద్ర క్రషర్స్ లో పనిచేస్తున్న సూపర్వైజర్ ఏడుకొండలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జలదంకి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. బుధవారం కావలి డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేస్ కు సంబంధించి వివరాలను డిఎస్పి పి శ్రీధర్ వెల్లడించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలదంకి మండలం అన్నవరం క్వారీ వద్ద ఎమ్మెల్యే రాకను డ్రోన్ తో గుర్తించి కత్తులు, రాళ్లతో, హత్య చేయాలని మాజీ ఎమ్మెల్యే ప్రణాళిక వేసినట్లు డిఎస్పి వెల్లడించారు. ఈ కేసులో %జు%1 ఇస్సారపు వేణు, 2 గొల్ల వినోద్ కుమార్, 3 దామెర్ల శ్రావణ్ కుమార్, 4 ఆత్మకూరు రాజేష్, 5 రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో వేణు, గోళ్ళ వినోద్, ను జమ్మలపాలెం వద్ద అరెస్టు చేసినట్లు మిగతా వారి కోసం ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి గాలిస్తున్నామని త్వరలో పట్టుకుంటామని వెల్లడించారు.

## గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సుడిగాలి పర్యటనలు



**గూడూరు, పెన్ పవర్ ఆగస్టు 20**

కోట మండల పరిధిలో శాసన సభ్యుడు పాశిం సునీల్ కుమార్ పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. తిన్నెలపూడి గ్రామంలో పురిని శ్రీనివాసులు – శ్రీమతి సుబ్బమ్మ దంపతుల కుమారుని వివాహ రిసెప్షన్‌లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదే మండలంలోని చెందోడు గ్రామంలో ఇటీవల మరణించిన పార్టీ కార్యకర్త, బూత్ కన్వీనర్ ధనంజయ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం మద్దాలి గ్రామంలో స్వర్గస్తులైన పార్టీ కార్యకర్త కాకాని రమణయ్య ఉత్తరక్రియలకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## రైల్వే పరంగా బిట్రగుంటను అభివృద్ధి చేయండి..

**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 20**

సాధారణ తనిఖీల్లో భాగంగా బిట్రగుంట రైల్వే స్టేషన్ కు విచ్చేసిన విజయవాడ డివిజనల్ మేనేజర్ మోహిత్ సోనాంకి స్వాగతం పలికిన బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నూరుద్దీన్. బిట్రగుంట లోని రైల్వే సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బిట్రగుంట రైల్వే స్టేషన్ లో జన శతాబ్ది మరియు ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ లకు హాల్టింగ్ కల్పించాలని కోరారు. కరోనా సమయంలో ఆగిపోయిన రైళ్లకు క్రూ చేంజింగ్ ( రైలు డ్రైవర్లు గాడ్లు డ్యూటీ మారే ప్రక్రియ బిట్రగుంట్ల ఉండడం ) కారణంతో అనధికారికంగా ఆగుతున్న రైళ్లను అధికారికంగా స్టాపింగ్ ఇస్తే బిట్రగుంట రైల్వే స్టేషన్ యొక్క ఆదాయం పెరుగుతుందని బిట్రగుంట లో ఉన్నటువంటి 600 ఎకరాల రైల్వే స్థలాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ తరఫున వినతి పత్రాన్ని సమర్పించారు. సానుకూలంగా స్పందించిన డిఆర్ఎం బిట్రగుంటకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. బిట్రగుంట రైల్వే స్టేషన్ లో స్టేషన్ మాస్టర్ కార్యాలయం, క్రూ చేంజింగ్ డిపో, రన్నింగ్ రూమ్, వివిధ విభాగలను తనిఖీలు నిర్వహించారు. రన్నింగ్ రూమ్ వద్ద చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి పులివెందుల గోవిందరాజులు మరియు నూకసాని శ్రీనివాసులు, జై భీమ్ అంబేద్కర్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవిచంద్ర అభివృద్ధి కమిటీ సభ్యులు జలీల్, అహ్మద్ బాషా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

